నవతెలంగాణ

1

వరంగల్-ములుగు

శుక్రవారం ఆగస్టు 30, 2024

ప్రశాంతంగా ముగిసిన గవర్నర్ పర్యటన

నవతెలంగాణ-వరంగల్

వరంగల్, హనుమకొండ జిల్లాల పర్యటన ముగిం చుకుని జనగామ జిల్లా పర్యటనకు వెళ్తుండగా వరంగల్ ఎన్ఐటి అతిథి గహం వద్ద రాష్ట్ర గవ ర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, తదితరులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జనగామ జిల్లా పర్యటనకు వెళ్తున్న క్రమంలో పోలీసులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు గౌరవ వందనం సమర్పించారు. పోలీసుల గౌరవ వందన సమర్పణ



అనంతరం బయలుదేరిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హన్మకొండ, వరంగల్ జిల్లాల్లో గవర్నర్ పర్యటన విజయవంతానికి సహకరించిన సహకరించిన ప్రజా ప్రతినిధులకు, జిల్లా యంత్రాంగానికి మీడియా ప్రతినిధులకు, ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్యలు కతజ్ఞతలు తెలిపారు. అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కె.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేటటౌన్, మండల పరిధిలోని అనారోగ్యానికి గురైన 87మంది బాధితులకు మంజూరైన ముఖ్య మంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు సుమారు 22లక్షల76వేల 500రూపాయల విలువ గల చెక్కులను గురువారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లా డుతూ ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే



కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదు కోవడం కోసం సిఎం రేవంత్‌రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం.. ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, కొండేటి అనిత మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండలాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పోశాల వెంకన్నగౌడ్‌తో పాటు మండల నాయకులు, పలు గ్రామాల అధ్యక్షులు వర్ధన్నపేట మండల పరిధిలోని జిల్లా, మండల, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్‌డ్యాం మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద ఆకేరువాగు చెక్ డ్యాంకు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. గతేడాది ఆకేరువాగు చెక్‌డ్యాం తెగిపోవడం వల్ల రైతులు పంటలు భూగర్భ జలం లేక తీవ్రమైన నష్టంతో మళ్లీ ఈ ఏడాది నష్టం రాకూడదని తక్షణమే చెక్‌డ్యాం మరమ్మతులు చేయించి రైతుల ఆశలు నెరవేరాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజిరెడ్డి, జిల్లా నాయకులు పోశాల వెంకన్నగౌడ్, ఇల్లందు గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మరుపట్ల సాయి, యాదగిరిగౌడ్, ప్రశాంత్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'ఎన్ఎస్ఆర్'లో వైద్యం వికటించి వ్యక్తి మృతి

- మృతదేహంతో కుటుంబ సభ్యుల ధర్నా

నవతెలంగాణ కాశిబుగ్గ

కాలు ఆపరేషన్ కోసం వస్తే వైద్యుల నిర్లక్ష్యంతో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన గురువారం ఆరేపల్లి సమీపంలోని ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో చోటు చేసుకుంది. మతుని భార్య సావిత్రి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం ముచ్చర్ల నాగారంకు చెందిన హరిప్రసాద్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలికి గాయమైంది. కాలు ఆపరేషన్ కోసం హరిప్రసాద్ గ్రేటర్ వరంగల్ మూడో డివిజన్ పరిధి ఆరేపల్లి శివారులోని ఎన్ఎస్ఆర్ హాస్ప టల్‌లో చేరారు. మొదట కాలికి ఆపరేషన్ చేసిన వైద్యులు అది ఫెయిల్ కావడంతో మరోసారి అదే



కాలికి ఆపరేషన్ చేశారు. అయితే మరోసారి వైద్యం వికటించి గురువారం హరిప్రసాద్ మృ చెందారు. దీంతో హరిప్రసాద్ మరణానికి వైద్యుల నిర్లక్ష్యమే కారణం అంటూ మృతుని కుటుంబ సభ్యులు మతదేహంతో హాస్పిటల్ ముందు ధర్నాకు దిగారు. కాలు ఆపరేషన్ కోసం వస్తే మనిషి ప్రాణాలే కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అపోలో పేరు పెట్టి నాణ్యతలేని వైద్యం అందిస్తున్న ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని హాస్పిటల్ యజమాన్యం హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కాగా ఈ విషయంపై ఏనుమాముల పోలీసులను వివరణ కోరగా బాధితుల నుండి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, బాధితులు ఫిర్యాదు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

నూతన జీపీగా తెట్టెకుంటతండా

పలు తండాల.. జీపీలు మార్పు


నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని తిర్మలాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తెట్టెకుంట తండాను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ ప్రకటించిన్నట్లు గురువారం స్థానిక ఎంపీడీఓ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వివరాలు వెల్లడిస్తున్నా.. ఆర్ అండ్ ఆర్ కాలనీ పేరును శివరాంపురం గ్రామ పంచాయతీగా పేరుగా మార్చిన్నట్లు తెలిపారు. జయరాంతండా (ఎస్) గ్రామ పంచాయతిలోని సూర్య తండా, శ్రీరాంనగర్ తండాను వెంకటేశ్వర్‌పల్లి గ్రామ పంచాయతిలో కలిపినట్టు పేర్కొన్నారు.బాలాజీ తండా గ్రామ పంచాయతీలోని బీల్‌నాయక్‌తండా, టేకులతండాలను ఉకల్ గ్రామ పంచాయతీలో కలిపినట్టు తెలిపారు.

ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మేజర్ ధ్యాన్ చంద్ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం ను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగరాజు సదానంద్ ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో ధ్యాన్ చంద్ చిత్రపటాన్ని ఆవిష్కరించి పూల మాల అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ధ్యాన్ చంద్ జీవిత క్రీడా విశేషాలు ప్రతిరోజు క్రీడల్లో విద్యార్థులు పాల్గొనడం



వలన కలుగు లాభాలను విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపా ధ్యాయులు తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలకిషన్, వేణు కుమార్, మాధవి, వెంకటస్వామి, భూక్య హరిలాల్, శివ కుమార్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, పి ఈ టి రఘువీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాగి శశిధర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్ మాధవి, మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శారీరక, మానసిక దృఢత్వం అవసరం

మానసిక వైద్య నిపుణులు డాక్టర్ భరత్‌కుమార్

నవతెలంగాణ-నెక్కొండ

విద్యార్థులు, యువత, మహిళలు శారీరక, మానసిక దృఢత్వం రెండు కలిగి ఉన్నప్పుడే సమాజంలోని ఘటనలను ధైర్యంగా ఎదుర్కోగలుగుతారని మానసిక వైద్య వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. భరత్ కుమార్ అన్నారు. గురువారం నెక్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ కరుణశ్రీ అధ్యక్షతన టేలి మానస్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాన సిక వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.భరత్ కుమార్, స్టూడెంట్ కౌన్సిలర్ పెండ్లి అశోక్ కుమార్, లైబ్రేరియన్, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్‌కుమార్ మాట్లా డుతూ పిల్లలు



ఆత్మస్థైర్యం, మనోధైర్యం కలిగి ఉండాలని, సెల్‌ఫోన్లకు బానిస కాకూడదన్నారు. అవసరం నిమిత్తం మాత్రమే సెల్ ఫోన్లను ఉపయోగించాలన్నారు. భరత్‌కుమార్‌ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బందం సన్మానించారు.

అస్తవ్యస్తంగా డీఎంహెచ్ఓ కార్యాలయం

కంపు కొడుతున్న కార్యాలయ ఆవరణ

నిరుపయోగంగా మందుల పంపిణీ వాహనాలు

తాగునీరు లేక వైద్య సిబ్బంది ఇబ్బందులు

అధ్వానంగా మరుగుదొడ్ల నిర్వహణ

పట్టించుకోని సంబంధిత ఉన్నతాధికారులు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ డీఎంహెచ్ఓ కార్యాలయం అస్త వ్యస్తంగా తయారైంది. కార్యాలయం నుంచి మందులు పంపిణీ చేసే వాహనాలు సైతం నిరుపయోగంగా మారాయి. వైద్య సిబ్బందికి కనీసం తాగునీటి వసతి కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పాటు మరుగు దొడ్ల పరిస్థితి అయితే చెప్పలేనంత కంపు కొడుతుంది. దీన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడా అన్నట్టు ఉంది వరంగల్ డీఎంహెచ్ఓ కార్యాలయ పరిస్థితి.

2005లో వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని జిల్లాలోని ఎస్సారెస్పీ కెనాల్ ప్రక్కన మంత్రి రెడ్యానాయక్, ఎంపీ రవీంద్రనాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. అప్పుడు వరంగల్ మున్సిపల్ మేయర్‌గా ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్యే బసవరాజు సారయ్య ఉన్నారు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు సుమారు 20ఏళ్ల అయినప్పటికీ కనీసం కార్యాలయం పేరు బోర్డు కూడా లేదు. దానితో పాటు కార్యాలయం భవనంపై కప్పు పెచ్చులూడిపోయిన దుస్థితి నెలకొంది. అయితే జిల్లాలోని వైద్యశాలలపై పర్యక్షించే ఉన్నతాధికారులు డీఎంహెచ్ఓ కార్యాలయాన్ని మాత్రం పట్టించు కోలేని దుస్థితి నెలకొంది. ఈ కార్యాలయం హాల్లో



మందుల పెట్టెలు, పోలియో చుక్కలు వేసే డబ్బాలు, తుప్పు పట్టిన రిఫ్రిజిరేటర్లు, కొంత మురుగు నీరు దర్శనమిస్తున్నాయి. కార్యాలయం ఆవరణంలో ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు పెరగడంతో కార్యాల యంలోకి దోమలుతో పాటు, పాములు, తేళ్లు వస్తున్నట్లు సమాచారం. వర్షాకాలం వచ్చిందంటే వర్షపు నీళ్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆవరణంలో నిలిచిన సంఘటనలు లేకపోలేదు. వరంగల్ జిల్లాలోని వివిధ మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి ఏదైనా కార్యాలయ పనుల నిమిత్తం ఆరోగ్యాధికారులు, సిబ్బంది సైతం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయానికి వస్తూపోతూ ఉంటారు. తాగునీటి సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేయక పోవడం వల్ల తాగుడానికి చుక్క నీరు లేకపోవడంతో అధికారులు సిబ్బంది గొంతులు ఎండిపో తున్నాయని వాపోతున్నారు.

జాడేలేని ఉచిత మందుల పంపిణీ

గతంలో ప్రతి జిల్లాలోని ప్రతి గ్రామానికి వెళ్లి రోగులకు వైద్య చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసేవారు. కానీ ప్రస్తుతం ఉచిత మందుల పంపిణీ జరగట్ల లేదని పలువురు వాపోతున్నారు. గతంలో మందులు పంపిణీ చేయడానికి ఉప యోగించిన వాహనాలు నిరుపయోగంగా పడిఉన్నాయి. అవి కార్యాలయం ఆవరణంలో ఒక పక్కకు నిలపడంతో అవి పూర్తిగా తుప్పు పట్టి పోయాయి. కొన్ని లక్షల రూపాయల విలువైన వాహనాలు నిరుపయోగంగా నిలిచివున్నప్పటికీ, వాటిని చూసుకుంటూ పోతున్నారు. తప్ప వాటిని ఉన్నత అధికారులు కనీసం పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అపరిశుభ్రంగా మరుగుదొడ్లు

జిల్లా వైద్య కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న మహిళ, పురుష సిబ్బందికి వేరువేరుగా మరుగు దొడ్లు నిర్మించారు. కానీ ప్రస్తుతం కొన్ని మరుగు దొడ్లకు తలుపులు పూర్తిగా ధ్వంస మ య్యాయి. కొన్ని తలుపులు లేక పోవడంతో సిబ్బంది అందులోకి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. మరుగుదొడ్లు శుభ్రం చేయక పోయేసరికి దుర్వాసన వెదజల్లుతుంది. అయిన ప్పటికీ సంబంధించిన పర్యవేక్షణ కార్యాలయంపై కొరవడిందని అనుకునేవారు లేక పోలేదు.

బూడిద పాలవుతున్న మందులు

ప్రభుత్వం కొన్ని లక్షల రూపాయలు వెచ్చించి గ్రామీణ ప్రాంతాల్లోనే నిరుపేదలకు నాణ్యతమైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో మందులను ఉచితంగా పంపిణీ చేయాలని అందిస్తే క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బంది వెళ్లి నిరుపేదలైన రోగులకు అందించడంలో జాప్యం జరగడంతో మెడిసిన్ విభాగంలో మందులు డేట్ అయి పోవ డంతో ఆయా మందులను కార్యాలయం ఆవర ణంలో విలువైన మందులను మంటలో కాల్చడంతో విలువైన మందులు బూడిదపాలు అవుతున్నాయి.

తుప్పు పట్టిన రిఫ్రిజిరేటర్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మందులను నిల్వ ఉంచేందుకు కొత్త రిఫ్రిజిరేటర్ ను ప్రభుత్వం నుండి కొనుగోలు చేసి కనీసం ఓపెనింగ్ కూడా చేయకపోవడంతో మూలకు పెట్టడంతో కొత్త రిఫ్రిజిరేటర్ తూప్పు పట్టి ఉన్నది. సంబంధించిన అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉన్నారనడానికి నిరుపయోగంగా ఉన్న రిఫ్రిజిరేటర్ కారణంగా కనిపి స్తుందని పలువురు బహిర్గతంగా చర్చించుకుంటున్నారు.

ప్రాణ త్యాగాల చరిత్ర సీపీఐ(ఎం) కార్యకర్తలదే

ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య

నవతెలంగాణ-వరంగల్

ప్రజల కోసం ప్రాణాలను అర్పించిన త్యాగాల చరిత్ర సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలదని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. గురువారం రామన్నపేట రఘునాథ్ కాలనీలో మూడ్రోజులుగా జరుగుతున్న సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా స్థాయి శిక్షణా తరగతులు చివరి రోజున పార్టీ నిర్మాణం పని పద్ధతులు అంశంపై బోధించి ముగింపు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి



భూ పోరాటాల వరకు నిలువ నీడలేని పేద ప్రజల కోసం ఎందరో సీపీఐ(ఎం)కార్యకర్తలు తమ ప్రాణాలను తణణపాయంగా అర్పించారని అన్నారు. అట్లాంటి వారు ఎందరో చరిత్రలో నిలిచారని, వారి స్ఫూర్తితో కార్యకర్తలంతా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడాలన్నారు. ఈ శిక్షణ తరగతులకు సింగారపు బాబు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రిన్సిపాల్‌గా వ్యవహ రించారు. కార్యక్రమంలో ఆ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల, ముక్కెర రామస్వామి జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్, సాగర్, ఎండీ బషీర్, ఏరియా కమిటీ సభ్యులు, కందుకూరు రమేష్, దామర శ్రీనివాస్, బోయపల్లి బాలయ్య, పులుమాటి శివ, సింగారపు సుమన్, జన్ను యాక య్యవిజయ, ఎండీ షమీం, చెవుల శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్, వినోద్, క్రాంతి, శ్రీలత పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

పహాని నకల్‌పై వ్యవసాయ రుణం తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని సీపీఐ (ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అర్హులైన రైతు లందరికీ రుణమాఫీ వర్తింపజేయాల, రుణమాఫీపై ప్రభుత్వ విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతి రైతుకు రెండు



లక్షలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేడు, షరతులు విధిస్తూ రైతులను మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు.ఏజెన్సీలో పట్టాదారు పాసుపుస్తకాలు లేకుండా పహాని నకల్‌పై అనేక మంది రైతులు రుణాలు తీసుకున్నారని,వీరికి రైతు రుణమాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బేషరతుగా మొదలు బ్యాంకులో రైతు రుణమాఫీ జమ చేయాలని, పట్టాదారు పాస్ పుస్తకాలు లేవని, అనేక కొర్రీలు పెట్టి అర్హులైన రైతులకు రుణాలు మాఫీ చేయకుండా ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. అనంతరం తహసీల్దార్ సజన్‌కుమార్‌కు వినతిపత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, మండల కమిటీ సభ్యుడు సోమ మల్లారెడ్డి, గుండు రామస్వామి, గొంది రాజేష్, నాయకులు కట్ట వెంకటేశ్వర్‌రావు, సోలిపురం రాజు, నిమ్మల బిక్షం, గుండు లెనిన్, తుంగపాటి సోమయ్య, ఎండీ రబ్బాని, శ్రీను, మంచాల కవిత అశోక్ పాల్గొన్నారు.

షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి

ఆర్డీవో కార్యాలయ ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-నర్సంపేట

షరతులు లేకుండా అర్హులైన రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నెలపదిహేను రోజులుగా రుణ మాఫీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన షరతుల వల్ల నేటి వరకు 50శాతం రైతాంగానికి కూడా రుణ మాఫీ వర్తింప జేయలేదన్నారు. రాష్ట్రంలో రుణ మాఫీకి అర్హులైన రైతులు 42లక్షలకు పైగా ఉన్నప్పటికీ సగం మంది



రైతులకు రుణమాఫీ అందలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన రైతుల రుణాలు రూ.31వేల కోట్లు ఉన్నప్పటికీ నేటికీ రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్ల వరకు మాత్రమే జమ చేశారన్నారు. ప్రస్తుతం వివిధ రకాల ఆంక్షలతో అర్హులైన రైతులకు రుణమాఫీ అందడం లేదని, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ అధికారుల తప్పిదం వల్ల అర్హులైన రైతులకు కూడా రుణమాఫీ వర్తించని పరిస్థితి ఎదురైందన్నారు. ఇప్పటికైనా ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తదనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్య సమ్మయ్య, కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్, బోళ్ల సాంబయ్య, మండల నాయకులు బుర్రి ఆంజనేయులు ఎస్కే. అన్వర్, పెండ్యాల సారయ్య, కట్కూరి శ్రీనివాసరెడ్డి, కత్తి కట్టయ్య, కమతం వెంకటేశ్వర్లు, గడ్డమీది బాలకష్ణ, లక్క రాజు, కలకోట అనిల్ వజ్జంతి విజయ, జగన్నాథం కార్తీక్, ఉదయగిరి నాగమణి, దాసరి నరేష్, ఇంద్ర, విలియం కేరి, యాకలక్ష్మి రాజేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మినీ స్టేడియంలో పిచ్చి చెట్లు, పొదల తొలగింపు

వాకర్స్‌కు అనుకూలంగా ట్రాక్ చదును పనులను పర్యవేక్షించిన చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట పట్టణ మినీ స్టేడియంలో ఇటీవల వర్షాలకు పిచ్చిమొక్కలు, గడ్డి గుబురుగా పెరిగి పా ములు, తేళ్లు క్రిమి కీటకాలతో ఉదయం సాయంత్రం వాకింగ్, జాగింగ్ చేసే వారికీ ప్రమాదం పొంచి వునందున వాకర్స్, ప్రజల విజ్ఞప్తి మేరకు కమిషనర్



జోనా, ఏఈ రాజేష్‌లకు చైర్పర్సన్ గుంటి రజనీకిషన్ మాట్లాడగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో పిచ్చి చెట్ల పొదళ్లను తొలగించే పనులను చేపట్టారు. గురువారం స్టేడియంలో డోజర్‌తో చేపట్టిన పనులను చైర్‌పర్సన్ పర్య వేక్షించారు. మినీ స్టేడియాన్ని వాకర్స్‌కు అను కూలంగా ట్రాక్‌ను చదును చేయాలని సూచించారు. పిచ్చి మొక్కలను శాశ్వతంగా తొలగిపోవడానికి గడ్డిమందు పిచికారి చేయాలన్నారు. స్టేడియంలో క్రీడలు నిర్వహించుకొనేలా అనుకూలంగా గ్రౌండ్‌ను తీర్చిదిద్దడానికి నర్సంపేట ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపాలి

టూకే రన్‌లో ఏఎస్పీ శివ ఉపాధ్యాయ

నవతెలంగాణ-మంగపేట

గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలపై యువత ఉక్కుపాదం మోపాలని ఏటూరునాగారం ఏఎస్పీ శివ ఉపాధ్యాయ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హోప్ స్వచ్ఛంద సంస్థ, మంగపేట పోలీసుల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా సే నో టు డ్రగ్స్ నినాదంతో పలు శాఖల అధికారులు కళాశాల విద్యార్థిని విద్యార్థులు మండల



యువతతో టూకే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్పీ శివ ఉపాధ్యాయ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన టుకే రన్ గంపోనిగూడెం క్రాస్ రోడ్ నుంచి కోమటిపల్లి క్రాస్‌రోడ్ తెలంగాణ సెంటర్ మీదుగా కళాశాలకు చేరుకుంది. ఈ టూకే రన్‌లో ప్రతిభ కనబరిచిన యువకులకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులను ఏఎస్పీ అందజేశారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్ ఖలీద్, ఎఎస్పీ మాట్లాడారు. మహానగరాల్లో మాత్రమే కనిపించిన డ్రగ్స్ విషయ సంస్కృతి నేడు పల్లెలకు కూడా వ్యాపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి డ్రగ్స్ వంటి మాధక ద్రవ్యాలు తీసుకుంటే నాడీ వ్యవస్థ దెబ్బతిని తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ఎక్కువగా యువత మాదకద్రవ్యాలకు బానిసలై తమ విలువైన జీవితాన్ని వ్యర్థం చేసుకుంటున్నారని అన్నారు. యువత ఉన్నత లక్ష్యాల వైపు దూసుకుపోవాలని కోరాడు గ్రామాల్లో డ్రగ్స్ గంజాయికి సంబంధించిన సమాచారం తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని యువతను కోరారు.ప్రారంభంలోనే సమాజానికి ఉపయోగకరమైన కార్యక్రమాన్ని నిర్వహించిన హోప్ స్వచ్ఛంద సంస్థ సభ్యులను శివ ఉపాధ్యాయ అభినందించారు. అనంతరం టూకే రన్‌లో పాల్గొన్న సుమారు 300మంది యువకులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం సీఐ శ్రీనివాస్, వంగపేట ఎస్సై టివిఆర్ సూరి, హోప్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుంకోజ్ ప్రశాంత్, సయ్యద్ ఫయాజ్, మినహాజ్ శ్రావణ్ సుంకోజు గణేష్, ఇమ్రాన్‌ఖాన్, సుమన్, కొమరగిరి సురేష్, జయరాంరెడ్డి, అయ్యోరి యానయ్య కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

భారత హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్

డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం

నవతెలంగాణ-ములుగు

భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ సేవలు మరువలేనివని ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం తెలిపారు. జాతీయ క్రీడ దినోత్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగులో గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జె సోమన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా



ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారత క్రీడారంగానికి ప్రత్యేకంగా హాకీ క్రీడకు ప్రపంచ ఖ్యాతి తెచ్చిన భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ సేవలను కొనియాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తిని చూపినప్పుడే శారీరక, మానసిక వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థులకు కళాశాల అన్ని రంగాల్లో అండగా ఉంటుందని పేర్కొన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జె సోమన్న మాట్లాడుతూ 1928, 1932, 1936ఒలంపిక్ క్రీడల్లో భారత హాకీ జట్టు ధ్యాన్‌చంద్ అసమాన క్రీడా సామర్థ్యం వలన బంగారు పతకాన్ని గెలిచిందని పేర్కొన్నారు. భారత హాకీకి ఎనలేని సేవలందించిన గొప్ప వ్యక్తి మేజర్ ధ్యాన్‌చంద్ అని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి బాలయ్య మాట్లాడుతూ నేటి యువత ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ అన్ని రంగాల్లో ముందుండాలని కోరాడు. కళాశాల న్యాక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. కవిత మాట్లాడుతూ విద్యార్థులు అకాడమిక్ అంశాలే కాకుండా క్రీడలు వంటి అంశాల పట్ల కూడా ఆసక్తి చూపినప్పుడే విజయం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డి రాధిక, కే సరిత, పి నాగమణి, బి శిరీష, ఎం అనిల్ కుమార్, పి ఉదయశ్రీ, పి విజిత, జె శంకర్, ఆర్ తేజోలత, టి శ్రీను, హెచ్ రమేష్, కే లక్ష్మి, వి ఐలయ్య ఎస్కే షరీఫా హాజరయ్యారు.

వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మంగపేట

వైద్యం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మంగపేట పీహెచ్‌సీ వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాగతి చిన్న డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. నాలుగైదు రోజులుగా జ్వరాలతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగులకు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి పరీక్షలు రాయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఒకవేళ టెస్టులు చేస్తే వచ్చిన రిపోర్టుల వివరాలను రోగులకు చెప్పడం లేదని వాపోయారు. కాగా జ్వరంతో బాధపడుతున్న తన బిడ్డను గత



సోమవారం చికిత్స నిమిత్తం మంగపేట ఆరోగ్య కేంద్రానికి తీసుకు వెళ్లగా టెస్టులు చేసిన వైద్యురాలు తన బిడ్డకు ప్లేట్ లేట్స్ తగ్గినా ఆ విషయం తమకు చెప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న తాను గురువారం తన బిడ్డను తీసుకొని మరోమారు ఆసుపత్రికి తీసుకువెళ్లగా చిన్నపిల్లలకు ఇక్కడ వైద్యం చేయడం లేదని, నాలుగైదు రోజులుగా జ్వరం తగ్గకుంటే మా ఆస్పత్రిలో చూడటం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిందని చిన్న వాపోయారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటుచేసిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పేదలకే వైద్యం అందకపోతే ఎలాగని ప్రశ్నించారు. పేద ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యురాలు వైశాలిని విధుల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశాడు. గతంలో అనేక ఆరోపణలు ఎదుర్కొన్న వైద్యురాలు వైశాలి పై సంబంధిత డిఎంఅండ్‌హెచ్ ఓ చర్యలు తీసుకోకపోవడంపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతు న్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు మేల్కొని వైశాలిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నల్లబెల్లం రవాణాదారుడికి రూ.70వేల జరిమానా

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని అడ్డబాటతండాకు చెందిన భూక్య రాజు అనే వ్యక్తి గతంలో నాటుసారా తయారీ దారులకు బెల్లం సరఫరా చేస్తూ పట్టుబడగా తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి గురువారం తెలిపారు. అయినా తన ప్రవర్తన మారకుండా మళ్లీ నాటు సారా తయారీదారులకు నల్లబెల్లాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రాల నుండి తీసుకొని వచ్చి సరఫరా చేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి నేరానికి పాల్పడినందున చెన్నారావుపేట తహసీల్దార్ ఫణికుమార్ ఆదేశాల మేరకు నిందితునికి రూ.70వేల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీజన్ కార్మికులకు ప్రమోషన్ కల్పించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జి.ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

విద్యుత్ శాఖలోని ఆర్టిజన్ కార్మికులకు పదోన్నతులు కల్పించాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు జి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం బాలసముద్రంలోని ఏకశిలా పార్కులో విద్యుత్ కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యుత్‌సంస్థలోని ఆర్టిజన్ కార్మికులను గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3, గ్రేడ్-4 లుగా విభజించారు. కానీ వారికి ప్రమోషన్స్ కల్పించడం లేదన్నారు. విద్యుత్ శాఖ నిబంధనలు పాటించకుండా విభజించి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల సవరణలో కూడా అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపచేసి ప్రమోషన్స్ కల్పించి వారి వేతనాల్లో కూడా మార్పు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా ఏర్పాటు శుభపరిణామం

నవతెలంగాణ-శాయంపేట

చెరువులు, కుంటల పరిరక్షణే ధ్యేయంగా హైడ్రా వ్యవస్థ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులో ఆక్రమణాల తొలగింపునకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా తరహా సంస్థను రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాలకు విస్తరింప చేయాలని కోరారు. మండలాల్లో హైడ్రాను విస్తరింపజేసి చెరువు, కుంటలను కబ్జా చేస్తున్న భూ కబ్జాదారులపై చర్యలు తీసుకొని, చెరువులను కాపాడాలని సాంబయ్య ప్రభుత్వాన్ని కోరారు.

ఘనంగా లక్కాకులమ్మ జాతర

నవతెలంగాణ-భీమదేవరపల్లి

ప్రకతి రమణీయతకు ఆనవాళ్లుగా ఉన్న మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామశివారు ఎత్తైన కొండలపై లక్కాకులమ్మ జాతర గురువారం ఘనంగా జరిగింది సందర్శకులు ఎత్తయిన కొండలు ఎక్కుతూ కొండలు గుట్టలు లోయలు సెలయేరులు చూసి సేదాతీరారు రకరకాల ఎత్తయిన చెట్లలో మధ్య పక్షుల కిలకిలలు వింటూ హర్షం వ్యక్తం చేశారు సందర్శకులకు ఇబ్బంది జరగకుండా నిర్వాణ కమిటీ అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు జాతరలో వ్యవస్థాపక అధ్యక్షులు కుక్క ముడి ప్రభుదాస్ నిర్వాణ కమిటీ అధ్యక్షులు మండల రవి సభ్యులు చల్లూరి రవీందర్ జనగాం సుధాకర్ రాంపల్లి రాజా వీరాచారి ఆకుల రంగయ్య, గడల రాజయ్య, భావన్లపల్లి ప్రభాకర్, మంద శ్రీధర్, గుర్రపు కొమురయ్య, రాచర్ల శివ, సట్ల శ్రీనివాస్, ఏనుగులమధు, నీలిగొండ వీరస్వామి, మంత్రి కుమారస్వామి, కనకయ్యలు సేవలందిస్తున్నారు.

టెన్నికాయిట్ బాలబాలికల ఎంపిక పోటీలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ మూడవ తేదీ వరకు నిజాంబాద్ జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ క్రీడా పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలుర, బాలికల ఎంపిక పోటీలు జేఎన్ఎస్‌లో నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి 50 మంది బాలికలు, 50మంది బాలురు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అధ్యక్షతన నిర్వహించగా వరంగల్ జిల్లా కార్యదర్శి గోకారపు శ్యాంకుమార్, హనుమకొండ జిల్లా కార్యదర్శి అల్వాల రాజకుమార్, కోశాధికారి జహూర్, పిడి నరసయ్య, పిఈటలు శ్రీధర్, సరిత, కావేరి, నిర్మల, భాస్కర్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ భూమయ్య సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-శాయంపేట

పేద ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ, తుది శ్వాస వరకు పార్టీని వీడకుండా ప్రజా సమస్యలపై ఉద్యమించిన కామ్రేడ్ పరికరాల భూమయ్య సేవలు చిరస్మరణీయమని ఎంసిపిఐ (యు) జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ అన్నారు. మండలంలోని నేరేడుపల్లె గ్రామంలో గురువారం కామ్రేడ్ పరికరాల భూమయ్య ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన స్థూపాన్ని ఆయన ఆవిష్కరించారు. పార్టీ జెండాను రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మద్దికాయల అశోక్ మాట్లాడుతూ కామ్రేడ్ భూమయ్య పేద ప్రజల పక్షాన అనునిత్యం పోరాడుతూ, ఎంపీటీసీగా ప్రజలకు సేవలు అందించి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, ఏఐసిటియు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పని చేశారని గుర్తు చేశారు. భూమయ్య మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చిందం రవి, మారపల్లి రవీందర్, రాజు, రాజేందర్, కటయ్య, భాస్కర్ పాల్గొని స్థూపం వద్ద నివాళులర్పించారు.

ఈ సంతాప సభలో ఎంసిపిఐ (యు) పోలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, గోనె కుమారస్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాస్ సావిత్రి, విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, మండల కార్యదర్శి ఎండి ఉస్మాన్, వ్యకాస నాయకులు చిలకల కొమురయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



నవతెలంగాణ-ఆత్మకూరు

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆత్మకూరు మండలంలో కొత్త గట్టు నుండి గుడెప్పాహడ్ సెంటర్ వరకు రోడ్డు అక్కడక్కడ గుంతల మయం కావడం ఆత్మకూరు సీఐ అర్.సంతోష్ ఆధ్వర్యంలో గుంతలను గురువారం రెడీ మిక్స్ తో పూడ్చి చేశారు. ఈ కార్యక్రమానికి పరకాల ఏసిపి కిషోర్ కుమార్ హాజరై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. వాహనదారులు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా అంటూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. కొత్త గట్టు నుండి గూడెప్పాడ్ జాతీయ రహదారి వరకు పలుచోట్ల ఏర్పడిన గుంతలను రెడీ మిక్స్ తో పూడ్చి వేసేందుకు చర్యలు తీసుకున్న ఇన్స్పెక్టర్ సంతోష్ ను ఏసిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేశ్వర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-శాయంపేట

బిఎల్‌వోలు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సుభాషిని హెచ్చరించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమాన్ని తహసిల్దార్ సుభాషిని నిర్వహించారు. బిఎల్‌వోలు ఇంటింటి సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటింటి సర్వేచేసి తప్పులను గుర్తించి ఫారం - 8 ద్వారా సవరణలు చేయాలని, కొత్త ఓటర్లను గుర్తించి బిఎల్ఓ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. మరణించిన ఓటర్లను గుర్తించి ఫారం - 7 ద్వారా మరణ ధ్రువీకరణ పత్రం అప్లోడ్ చేసి మరణించిన ఓటర్లను తొలగించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దష్టిలో పెట్టుకొని సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారి, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ ఇమామ్, డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, సూపర్వైజర్లు శరత్ కుమార్, అచ్చారావు, రమేష్, శైలజ, బిఎల్ఓ సంఘం అధ్యక్షుడు వంగేటి సత్యం, బిఎల్వోలు పాల్గొన్నారు.

విద్యార్థి జీవితంలో క్రీడలు అంతర్భాగం కావాలి





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జీవితంలో క్రీడలు అంతర్భాగం కావాలని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు ప్రాంగణంలో స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య అధ్యక్షతన 'జాతీయ క్రీడా దినోత్సవం' సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, యువతకు క్రీడలపై ఆసక్తి తగ్గింది అని, శారీరక ఆరోగ్యంతోనే మానసిక ఆరోగ్యం కుడా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అబివద్ధి అధికారి ఆచార్య ఎస్.వాసుదేవరెడ్డి, వ్యాయమ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏటీటీటీ.ప్రసాద్, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏకశిల హైస్కూల్‌లో ....

భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్‌చంద్ గౌరవ సూచకంగా అతని జన్మదినం ఆగష్టు 29 వ తేదీని 'జాతీయ క్రీడాదినోత్సవం' ప్రముఖ రచయిత, సామాజిక దార్శనికుడు గిడుగు వెంకటరాంమూర్తి జన్మదినాన్ని 'తెలుగు భాషా దినోత్సవం' గా జరుపుకునే సందర్భంగా కెయుసి రోడ్, హన్మకొండ నందు గల ఏకశిల హైస్కూల్ లో ఘనంగా నిర్వహించారు. మన తెలుగు భాషా గొప్పదనాన్ని తెలియజేస్తూ ఫ్లక్కార్డులు ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ గౌరి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎవరైతే వారివారి అభిరుచికి తగిన పలు రకాల క్రీడల పట్ల మంచి నైపుణ్యం ప్రదర్శిస్తారో వారికి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మన మాతభాషను ఎల్లప్పుడు గౌరవిం చాలని సూచిస్తూ, తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి ఉపాధ్యాయులు వేణుగోపాల స్వామి, రవీందర్, రవి విద్యార్థులు పాల్గొన్నారు.

శాయంపేట : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి అన్నారు. మండలంలోని గోవిందాపూర్ గ్రామ శివారు లోని కేజీబీవీ పాఠశాలలో గురువారం స్పోర్ట్స్ డే నిర్వహించి, విద్యార్థులు స్పోర్ట్స్ డే ఆకృతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరులోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలతో పాటు వివిధ పాఠశాలల్లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎం జి రాజన్న ఆధ్వర్యంలో పిడి సునీల్ ఏర్పాట్ల మధ్య మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తితో విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో పాల్గొని శారీరక మానసిక ధృఢత్వాన్ని పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు, పీడీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రేరణ విద్య వికాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం కొత్తూరు మార్కెట్ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగుభాషా, జాతీయ క్రీడా దినోత్స వం నిర్వహించడం జరిగింది. తెలుగు భాష ఆవశ్యకత గిడుగు రామ్మూర్తి పంతులు సేవలు క్రీడల ఆవశ్యకత ధ్యాన్‌చంద్ కృషి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవమ్మని ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీలత రెడ్డి, సలహాదారు కే శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

సుబేదారి : వ్యావహారిక భాషకు తొలి అడుగు గిడుగు రామ్మూర్తి అని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరిజ్యోతి అన్నారు. గురు వారం తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలుగుభాష అమ్మ వంటిదని మొదట తెలుగు భాష మీద పట్టు సాధించి ఇతర భాషల మీద కూడాపట్టు సాధించడం విద్యార్థులు అలవర్చుకోవాల న్నారు. ఈ సందర్భంగా ప్రజల వాడుక భాష కోసం ఉద్యమాన్ని చేపట్టిన గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని మాతృభాష దినోత్సవంగా జరుపుకో వడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కర్రే సదాశివ్, అధ్యాపకులు డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఫిరోజ్ పాషా, డాక్టర్ శ్రీధర్, కుమార్‌లోథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బంజార కాలనీ తీజ్ వేడుకల్లో నాయిని



నవతెలంగాణ-నయీంనగర్

లంబాడి సోదరుల పండుగల్లో అతి ప్రత్యేకమైన పండుగ తీజ్ పండుగని అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ 52వ డివిజన్ రాంనగర్ (బంజారా కాలనీ)లో నిర్వహించిన తీజ్ వేడుకల్లో పాల్గొని పూజలు చేసిన అనంతరం మాట్లాడుతూ లంబాడి సోదరుల పండుగల్లో అతి ప్రత్యేకమైన తీజ్ వేడుకల పుణ్యఫలం ద్వారా మంచి జరగాలని కోరుతూ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీలో ఏ సమస్యలున్నా తన దష్టికి తీసుకు వస్తే తక్షణమే వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ గ్రామసభలు

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని 24 గ్రామాలలో 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులపై 15 వ సామాజిక తనిఖీ సభ్యులు గురువారం రెండవ విడతలో రెండు గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. మండలంలోని పెద్దకోడెపాక, కొప్పుల గ్రామాలలో సామాజిక తనిఖీ టీం సభ్యులు ఉపాధి పనులపై విచారణ చేపట్టి, రికార్డులను పరిశీలించి, కూలీలతో మాట్లాడి గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభలో ఉపాధిపనులలో జరిగిన పొరపాట్లను వెల్లడించారు. బాధ్యుల నుండి వివరణ తీసుకున్నారు. ఈ గ్రామ సభలలో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ టీం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతుర్లు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కుసుంబ వేణు (48) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మరణించాడు. వేణుకు ఇద్దరు సంతానం కుమార్తెలు కావడంతో, అతని కుమార్తెలు ఐష్, రేష్మ లు కుమారుల బాధ్యత తీసుకొని తండ్రికి దహన సంస్కారాలు నిర్వహించి, తలకొరివి పెట్టారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కంటతడి పెట్టారు. వేణు తండ్రి దామోదర్ మరణించి ఏడాది కాకముందే కుమారుడు మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సినిమాలు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

టెలి సినిమాలు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని మాజీ సర్పంచి ఎర్రబెల్లి శరత్‌శ్చంద్ర ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం సినీ నటుడు నిర్మాత సామ్రాట్ విక్రం, సినీ దర్శకుడు ఎంఎస్.వాసు సారధ్యంలో నిర్మిస్తున్న టెలి సినిమా పరివర్తన వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. నేటి సమాజంలో సమాజానికి మానసిక ఉల్లాసంతోపాటు ఉత్సాహాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా టెలిసినిమాలు నిర్మించాలని సూచించారు. అనంతరం సిని నిర్మాత ఎస్ఎస్‌కే ప్రొడక్షన్ అధినేత నటుడు సామ్రాట్ విక్రం మాట్లాడుతూ ధర్మసాగర్ పరిసర ప్రాంతాల, ఎత్తయిన ఇనుప రాత్రి గుట్టలు, రిజర్వాయర్ ప్రాంతం, మిషన్ భగీరథ కేంద్రంలో చిత్రీకరణ అతి త్వరలో ప్రారంభం చేస్తామన్నారు. ఒక మంచి కథతో సమాజానికి ఒక మంచి సందేశం ఈ టెలిఫిల్మ్ ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా కొన్ని కీలకమైన సన్నివేశాలు మండల కేంద్రం లో చిత్రీకరిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో సింగర్ తిలక్, రా యుళ్ల సాంబరాజు, నాగవెల్లి దుర్గరాజు,గుండె జగదీష్ బాబు,ఎండి ముజీద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైన్స్‌ల్యాబ్ వరం



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీసైన్స్ ల్యాబ్‌ను పాలకుర్తి ఉన్నత పాఠశాలకు మంజూరు చేయడం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరమని విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. పాలకుర్తి ఉన్నత పాఠశాలకు పీఎంశ్రీ సైన్స్ ల్యాబ్ మంజూరు కావడంతో నిర్మాణ పనులను గురువారం హెచ్ఎం పాయం శోభారాణి, ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు మండల కేంద్రంలో సైన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ప్రయోగాల ద్వారానే విద్యార్థిని, విద్యార్థులు వాస్తవ విషయాలు తెలుసుకుంటారన్నారు. పీఎంశ్రీ సైన్స్ ల్యాబ్‌ను విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు





నవతెలంగాణ-ఐనవోలు

మండలం కొండపర్తి గ్రామం లోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో గురువారం గుడి గోపుర సుదర్శన చక్ర పున ప్రతిష్ఠ కార్యక్రమం, సత్యనారాయణ స్వామివ్రతంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల సుమన్, మండల నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, రాకేష్ రెడ్డి, కత్తి సుధీర్, మాజీ రాధిక శ్రీనివాస్ , మదాసీ సుమన్, కట్టురి రహీం, పాక్స్ వైస్ చైర్మన్ మదాసి బాబు గుడి చైర్మన్ వడ్డేపల్లి వెంకట్, కందుల రాజేందర్ రెడ్డి , యూత్ నాయకులు ఆరూరి అశోక్, రమేష్, గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జి సునీల్ తో పాటు గ్రామ, మండల , గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు పరామర్శ

ఐనవోలు మండల పరిధిలోని కొండపర్తి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాచర్ల రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల సుమన్, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

ఒంటిమామిడిపల్లి గ్రామంలో బీరన్న గుడి దగ్గరికి సీసీ రోడ్డును నిర్మించాలని, ఒంటిమామిడిపల్లి గ్రామంలోని నాగపురం ఆమ్లెట్ గ్రామంకు రేషన్ బియ్యం నేలలో 2 రోజులు ఇవ్వలని వినతి పత్రంలను ఒంటిమామిడిపల్లి కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షులు గిర్క రాజు, పెద్ద కురుమ మహేందర్ ఒంటిమామిడిపల్లి యూత్ అధ్యక్షులు మజ్జిగ శ్రీకాంత్, నాగపురం, గోనె భాస్కర్ కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు సమర్పించారు.

అంగరంగ వైభవంగా న్యూశాయంపేటలో బోనాలు



నవతెలంగాణ-సుబేదారి

డప్పు చప్పుళ్ళ శివసత్తుల పూనకాలతో న్యూ శాయంపేటలో గురువారం పోచమ్మతల్లి బోనాలు పండుగను అంగరంగ వైభవంగా జరిగింది. 31 వ డివిజన్ కార్పొరేటర్ మమిండ్ల రాజు ఆధ్వర్యంలో బోనాల పండుగకు ఏర్పాట్లు చేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, డీసీసీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి బోనాల ఉత్సవాలకు హాజరయ్యారు. శ్రావణ మాసంలో తెలంగాణ పల్లెల్లో బోనాల పండుగ నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. ఈనెల 5న శ్రావణమాసం ప్రారంభం కావడంతో అప్పటినుంచి పల్లెల్లో బోనాల సందడి నెలకొంది. గురువారం న్యూ శాయంపేటలో పోచమ్మ తల్లి బోనాలు నిర్వహించారు.న్యూ శ్యాయంపేటలో అందరూ కలిసి కట్టుగా వెళ్లి మొక్కులు చెల్లిస్తారు. రైలు పట్టాలు దగ్గర చాలా పోచమ్మ గుడి ఉండడం దాన్ని దాటి వెళ్ళడం ప్రత్యేక అనుభూతి ఇస్తుంది. గ్రామస్తులు, భక్తులు అందరూ ఐక్యమత్యంతో ఈ పండుగ జరుపుకోవడం ఆనవాయితీ. ఈ పండగలు చుట్టూ ఉన్న వారిని కలుపుకుని పోవడానికి బాటలు వేస్తాయి. ఆనందకరమైన పలకరింపులు,బాధలు అన్ని ఈ రోజు మరచిపోయి మానసిక పునరుత్తేజానికి నాంది పలికేందుకు బోనాలు పండగ దోహదం చేస్తాయి. పిల్లాపాపలతో ఊరు జనం అంతా బోనాలు నెత్తిన పెట్టుకొని పోచమ్మ ఆలయానికి వెళ్లి మొక్కులు సమర్పించుకున్నారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి ఊరంతా సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు కురిసి పాడిపంటలు పచ్చగా ఉండాలని మొక్కుకున్నారు.

బోనాల ఉత్సవాలకు ఆడబిడ్డలతో పాటు అల్లులను బంధువులను పిలుచుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బోనాల ఉత్సవాలకు హాజరై ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు సుఖ సంతోషాలతో గడపాలని ఆదేవతను కోరుకున్నారు.

31న ఎంప్లాయిస్ జేఏసీ సమావేశం

నవతెలంగాణ-సుబేదారి

కలెక్టరేట్లోని టీఎన్జీవోస్ భవన్లో జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల నేతలతో జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో జెఎసి నిరసన ప్రదర్శనలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా టిజిఇజెఎసిలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్, నాలుగవ తరగతి ఉద్యోగ సంఘాలతో ఆగస్టు 31న కలెక్టరేట్లోని టీజీఓస్ భవన్లో సాయంత్రం 4గంటలకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేయలని సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగినది. జేఏసీ భాగస్వామ్య సంఘాలన్ని తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా టీ ఎన్ జీ ఓస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఈ సమావేశంలో కోరనైనది. ఈ సమావేశంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సంఘాల నేతలు సర్వర్ హుస్సేన్, గోవర్ధన్, గోపాల్, రెడ్డి,సంజీవరెడ్డి,మల్లారెడ్డి, హరికృష్ణ,వెంకట్ రెడ్డి, కుమారస్వామి, జగదీష్ చంద్ర రెడ్డి, నరసింహ చారి, రాజు, టీ ఎన్ జీ ఓస్ నేతలు బైరీ సోమయ్య, రాజేష్ ఖన్నా, శ్యాంసుందర్, రాంప్రసాద్, రాజేష్ ఖన్నా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ మెర్జింగ్ ప్రక్రియ పూర్తి చేస్తాం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండేలా చేపట్టిన ఓటర్ మెర్జింగ్ ప్రక్రియ వంద శాతం పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పార్థసారథి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఓటర్ మెర్జింగ్, ఓటర్ జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ జాబితా తయారీలో అభ్యంతరాలు, ఫిర్యాదులు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 11 మండలాల పరిధి 248గ్రామ పంచాయతీల పరిధిలో 2092 వార్డులున్నట్లు తెలిపారు. వచ్చే నెల 6వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించాల్సి ఉన్నదని అన్నారు. గ్రామ పంచాయతీ వార్డులు వారిగా కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా ఓటరు జాబితా మెర్జింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. టీఈ పోల్ సాఫ్ట్‌వేర్‌లో ఓటర్ జాబితా మెర్జింగ్ జరుగుతున్నదని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 50 శాతం వరకు ఓటరు జాబితా మెర్జింగ్ పూర్తి చేశామని అన్నారు. రానున్న రెండు రోజుల్లో మిగతా 50శాతం పూర్తి చేస్తామని అన్నారు. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నామని అన్నారు. ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. 9వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో జిల్లాలో సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సెప్టెంబర్ 21వ తేదీన వార్డుల వారీగా తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీఓ నారాయణరావు, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఆర్డీఓ మంగిలాల్, తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం హైస్కూల్‌లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి ఎంజీఎం హైస్కూల్‌లో గురువారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్ వంటి క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ... క్రికెట్‌కు అంతగా వైభవం లేని రోజుల్లో హాకీ క్రీడా ద్వారా భారతదేశం పేరు, ప్రతిష్ఠల్ని ధ్యాన్‌చంద్ అంతర్జాతీయంగా చాటి చెప్పారని గుర్తు చేశారు. ఒలంపిక్స్‌లో మన దేశానికి మూడు బంగారు పథకాలు అందించిన గొప్ప క్రీడాకారుడని ఆయన సేవలు కొనియాడారు. క్రీడా నైపుణ్యం ఉన్న విద్యార్థులను రాష్ట్రస్థాయిలో పంపించడంలో తమ పాఠశాల కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. ఇందుకు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మోహన్, పీఈటీ రమేష్, అంకితభావంతో పనిచేయడం పట్ల అభినందించారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో...

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో గురువారం హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి హెచ్ఎం దేసు సతీష్‌కుమార్, దూలం కుమారస్వామిగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. దేశంలోని క్రీడాకారులందరికీ ధ్యాన్‌చంద్ స్ఫూర్తి అని కొనియాడారు. ఆయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు క్రీడాకారులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల పీడి సరిత ఆధ్వర్యంలో విద్యార్థులకు రన్నింగ్, కబడ్డీ, చెస్, క్యారం, తదితర క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, స్వామి, దేవేందర్, సదానందం, తిరుపతి, సత్యనారాయణ, ముస్తాఖ్, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

జడల్పేట ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం




నవతెలంగాణ-చిట్యాల

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని జడల్పేట ఉన్నత పాఠశాలలో మూడు రోజులపాటు పాఠశాల విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మధు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లింగయ్య మాట్లాడుతూ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విషయమని తెలిపారు. క్రీడలు శారీరిక దారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్, క్యారమ్స్, చెస్ తదితర క్రీడలు నిర్వహించిన విజేతలకు వాసవి క్లబ్ సభ్యులు తంగళ్లపల్లి రాజభాస్కర్, సంతోష్ బహుమతులు ప్రదానం చేశారు. వాసవి క్లబ్ అధ్యక్షులు, సభ్యులు, ఏపీసీ చైర్‌పర్సన్, ఉపాధ్యాయులు లక్ష్మి, పావని, లావణ్య, రజిత, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-గణపురం



స్థానిక మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాలలో గురువారం జాతీయ క్రీడ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థుల కోసం స్పోర్ట్స్ మెటీరియల్‌ను మండల కేంద్రానికి చెందిన మామిడి శెట్టి రవీందర్ (రెక్స్ రవి) అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సాంబయ్య, ప్రిన్సిపాల్ సుమన్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతులు ధృవపత్రాలతో సంప్రదించాలి

- మండల నోడల్ అధికారి సుధాకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండల కేంద్రమైన తాడిచెర్లలోని కేడీసీసీబీ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, కొయ్యూరు గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లలో రుణం కలిగి ఉండి పంట రుణమాఫీ కాని, రేషన్ కార్డు లేని రైతులు కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం వ్యవసాయ అధికారికి కుటుంబ ధృవ పత్రాలు అందజేయాలని మండల వ్యవసాయ, నోడల్ అధికారి అత్తె సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. సంబంధిత రైతులు ధృవీకరణ పత్రంపై పంచాయతీ కార్యదర్శి సంతకం తీసుకోవాలని, కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డు జిరాక్స్, క్రాప్ లోన్ బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీలు, పట్టా పాస్ బుక్ జిరాక్స్ జతపర్చాలన్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాన్ని సందర్శించినప్పుడు కుటుంబ సభ్యులందరూ అందుబాటులో ఉండి ధ్రువపత్రాలు సమర్పించి వ్యవసాయ అధికారితో ఫోటో దిగాలని సూచించారు. రుణ ఖాతాకు సంబంధించిన బ్యాంకు ఏ మండలంలో ఉంటుందో ఆ మండలంలోని వ్యవసాయ అధికారికి కుటుంబ ధృవీకరణ పత్రం అందజేయాలని సూచించారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ...

- ఆరేవాగు బ్రిడ్జిపై వృథాగా పోతున్న నీరు

నవతెలంగాణ-మల్హర్‌రావు

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని మల్లారం గ్రామ పరిధి తాడిచెర్ల, మల్లారం, చిన్నతూండ్ల గ్రామాల ప్రజలకు తాగునీటి సరఫరా కోసం గత ప్రభుత్వం ఆరేవాగు బ్రిడ్జిపై నుంచి మిషన్ భగీరథ పైప్ లైన్ వేసింది. కానీ, వారానికోసారి పైప్‌లైన్ లీకేజీ కావడం తాగునీరు వృథాగా పోవడం పరిపాటిగా మారింది. ఇసుక, బొగ్గు లారీలు అధిక లోడ్‌లతో వెళ్లడంతో బ్రిడ్జి పై భారీ గుంతలు ఏర్పడి లీకేజీ నీరు నిలిచి చిన్నపాటి కుంటను తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు గుంతల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్న ఘటనలు ఉన్నాయి. ఈ లీకేజీలకు మిషన్ భగీరథ, గ్రిడ్ అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. బ్రిడ్జిపై నీరు నిల్వడం, లారీలు నిత్యం నడవడంతో వంతెనపై భారీగా గుంతలు ఏర్పడి, పిల్లర్ల మధ్యలో రాడ్లు తేలి బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. రాత్రి వేళల్లో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ వంతెనపై నుంచి నిత్యం తాడిచెర్ల, మల్లారం, చిన్నతూండ్ల గ్రామాల ప్రయాణికులు కొయ్యూర్ మీదుగా కాటారం, మంథని వెళుతుంటారు. భారీ ప్రమాదాలు జరగకముందే భూపాలపల్లి జిల్లా కలెక్టర్ పట్టించుకుని మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలకు శాశ్వత పరిష్కారం చూపాలని, గ్రిడ్ అధికారులు, ఆర్అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణ చర్యలు, వసతి గృహాల్లో సోలార్, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, మహిళాశక్తి తదితర అంశాలపై పంచాయతీరాజ్, డీఆర్డీఏ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ, టీజీఈడబ్ల్యూఐడీసీ, ఆర్‌డబ్ల్యూఎస్, డీపీఎం, ఏపీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య సమస్యలు, సీజనల్ వ్యాధులపై తక్షణం స్పందించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు ప్రబలకుండా మండల ప్రత్యేక అధికారులు వైద్య సేవలపై పర్యవేక్షణ చేయాలని అన్నారు. వ్యాధులు ప్రబలే ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి జ్వరాలు ప్రబలకుండా నియంత్రణ చేయాలని తెలిపారు. జ్వర పీడితులు ఎక్కువగా ఉండే గ్రామాలను గుర్తించి వారిని ప్రభుత్వాసుపత్రులకు తరలించాలని ఆదేశించారు. టి హబ్ వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వైద్య పరీక్షల రిపోర్టులు ఆధారంగా తక్షణమే వైద్య సేవలు అందించాలని సూచించారు. వసతి గృహాల్లో సోలార్, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు నేటికీ ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులు, అన్నిశాఖల వసతి గృహాలు ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓలు సంయుక్తంగా ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరిగిన పనులకు ఎంబీ ఆధారంగా బిల్లుల చెల్లింపునకు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. జిల్లాలో 265 పాఠశాలల్లో పనులు చేపట్టగా 182 పాఠశాలల్లో మొత్తం పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 83 పాఠశాలల పనులు పురో గతిలో ఉన్నట్లు తెలిపారు. ఎంపీడీఓ, ఇంజినీరింగ్ అధికారులు బిల్లులు చెల్లింపులో జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు. కలెక్టరేట్‌లో వారం రోజుల్లో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెల్పూర్‌లో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరుగుదొడ్లు లేని కుటుంబాలకు మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందని తెలిపారు. ఇంకుడు గుంతలు నిర్మాణం కూడా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీఓ నారాయణ రావు, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, మండల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రతి గ్రామంలో ఫీవర్ సర్వే

నవతెలంగాణ-మహాదేవపూర్

సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ప్రతి గ్రామంలో ఫీవర్ సర్వే చేపడుతున్నామని అంబటిపల్లి పీహెచ్‌సీ హెల్త్ సూపర్వైజర్ మసుక్ అలి తెలిపారు. గురువారం సూరారం సబ్ సెంటర్ పరిధిలో పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఒక్కో ఆశావర్కర్ 25కుటుంబాలను సర్వే చేయాలని సూచించారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడే పాటించాలని అన్నారు. గ్రామపంచాయతీ, శానిటేషన్ సిబ్బంది వివిధ శాఖల సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ, శైలజ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బొగ్గు బ్లాకులు సింగరేణికే అప్పగించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



తెలంగాణలో బొగ్గు బ్లాకులను అపార అనుభవం కలిగిన సింగరేణికే అప్పగించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేటీకే-5 ఇంక్లైన్, ఏరియా ఆసుపత్రి అధికారులకు కార్మికులు సంతకాలు చేసిన పలు డిమాండ్లతో కూడిన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఊరిస్తున్న కార్మికుల సొంత ఇంటి కలను నెరవేర్చాలని, సింగరేణి యాజమాన్యం లాభాలు ప్రకటించి 35శాతం వాటా కార్మికులకు వెంటనే చెల్లించాలని, పెర్క్స్‌పై ఇన్కమ్ టాక్స్ రిటర్న్ చేయాలని, సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.30 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, 190/240 మస్టర్లు పూర్తి చేసిన బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా డిసిగ్నేషన్ మార్చాలని, వరుసగా జరుగుతున్న ప్రమాదాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 11వ వేజ్ బోర్డు జీతాల ప్రకారం రిటైర్ అయిన వారికి పెన్షన్, గ్రాట్యుటీ సరిచేసి ఇవ్వాలని, 2022-23 ఆర్థిక సంవత్సరంలో సీఎంపీఎఫ్ వడ్డీ 0.01శాతం తక్కువ కట్టించినందున వెంటనే జమ చేసి, 2023-24 వరకు సీఎంపీఎఫ్ లెక్కలు సరిచేసి ఆన్లైన్‌లో ప్రకటించాలని అన్నారు. గెలిచిన కార్మిక సంఘానికి గుర్తింపు పత్రం రెండు సంవత్సరాల కాల పరిమితితో ఎలక్షన్ జరిగిన నాటి నుండి వెంటనే జారీ చేయాలని కోరారు. అప్పటివరకు అన్ని యూనియన్లకు సమాన అవకాశం కల్పించి, స్ట్రక్చర్ కమిటీలు వేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

జిల్లా పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గంలో మండలానికి పెద్దపీట

గౌరవాధ్యక్షులు, ఉపాధ్యక్షులతోపాటు మరొకరికి స్థానం





నవతెలంగాణ-మహదేవపూర్

జిల్లా పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా రేగొండ మండలం కోనరావుపేట పంచాయతీ కార్యదర్శి బి రాంబాబును అధ్యక్షులుగా ఎన్నుకోగా మహాదేవపూర్ మండలానికి ముగ్గురుకి స్థానం కల్పించింది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా పలుగుల గ్రామ కార్యదర్శి సమ్మయ్య ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా పెద్దంపేట కార్యదర్శి బల్ల సృజన్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎల్కేశ్వరం కార్యదర్శి దామరకుంట గాయత్రి ఎన్నికైనట్టు జిల్లా గౌరవ అధ్యక్షులు సమ్మయ్య గురువారం తెలిపారు. జిల్లా నుండి మహాదేవపూర్ మండలానికి పెద్దపేట వేయడంతో ప్రతి గ్రామ కార్యదర్శికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ కార్యదర్శుల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని ఆయన హామీ ఇచ్చారు.

కాళేశ్వర-ముక్తేశ్వర విశ్వవిద్యాలయం నెలకొల్పాలి

- గవర్నర్‌కు టీపీయూఎస్ వినతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాంతంలో గోదావరి నది తీరాన కాళేశ్వర-ముక్తేశ్వర విశ్వవిద్యాలయం నెలకొల్పి ఈ ప్రాంత విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) నాయకులు కోరారు. గురువారం వరంగల్ నిట్ అతిథి గృహంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఓ 317 వల్ల స్థానికత కోల్పోయి కుటుంబాలకు దూరంగా సుదూర ప్రాంతాలలో ఉద్యోగం చేస్తూ ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తక్షణం న్యాయం చేయాలని, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత పరిష్కరించాలని కోరారు. పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, బీఈడీ అర్హత గల ఉపాధ్యాయులకు ప్రాథమిక హెచ్ఎం పదోన్నతులలో అవకాశం కల్పించాలని, మోడల్, కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు ములుకల్ల తిరుపతి, పత్తి వెంకట రామిరెడ్డి, టీపీయూఎస్ రాష్ట్ర నాయకులు చిదురాల సుధాకర్, రిటైర్డ్ ఉద్యోగుల సెల్(బీజేపీ) కో చైర్మన్ పులి సరోత్తంరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు బత్తిని వెంకటరమణ,ఉప్పుల సతీష్ హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బత్తిని వీరస్వామి, సంగెం శ్రీనివాస్, మానుకోట జిల్లా అధ్యక్షులు జంజీరాల నాగరాజు, వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు బాలాజీరావు తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషతోనే మానసిక వికాసం



నవతెలంగాణ-మహదేవపూర్

మాతృభాషతోనే మానసిక వికాసం అని మహదేవపూర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ అన్నారు. గురువారం గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా మహదేవపూర్ డిగ్రీ కళాశాల తెలుగుశాఖ ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాషలోని భావవ్యక్తీకరణ సంపూర్ణంగా వ్యక్తం చేయవచ్చుని అన్నారు. గ్రాంథిక భాషలో, సంస్కృత భాషలో ఉన్న భాషను కేవలం పండితులకు అర్థమయ్యే భాషను, పామరులకు కూడా అర్థమయ్యే విధంగా గిడుగు రామ్మూర్తి వ్యవహారిక భాషా ఉద్యమాన్ని నడిపాడని గుర్తు చేశారు. ఎన్ని భాషలు నేర్చుకున్న మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పీజీ కళాశాలకు భవనాన్ని నిర్మించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల జోసఫ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



పీజీ కళాశాలకు సొంత భవనాన్ని నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో పీజీ కాలేజీకి సొంత భవనం లేక సింగరేణి పాఠశా లలో రెండు గదులను కేటాయించారని అన్నారు. కళాశాలలో పిచ్చి మొక్కలతో లోపలికి వెళ్లే దారి లేదని అన్నారు. డిగ్రీ చేసిన విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదవాల్సి వస్తుందని, ఈ విద్యా సంవత్సరానికైనా తాత్కాలిక భవనం ఏర్పాటు చేసి ఈ అకాడమిక్ ఇయర్‌ను కొనసాగించాలని సూచించారు, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని , లెక్చరర్లు కూడా విద్యార్థులకు అందుబాటులో ఉండడం లేదని, అధికారులు స్పందించి తగు చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. పీజీ కళాశాల కోసం తాత్కాలికంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఒద్దులే సాకేత్ రెడ్డి, ఇందారపు అరవింద్, మాతంగి దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ వికటించి వృద్ధుడు మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమని హాస్పిటల్ ఎదుట

మృతుడి బంధువుల ఆందోళన

నవతెలంగాణ-మహాదేవపూర్



ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో దారుణం చోటుచేసుకుంది. కంటి శస్త్రచికిత్స కోసం వచ్చిన వృద్ధుడు మృతిచెందాడు. కాగా వైద్యుల నిర్లక్ష్యమే కారణం అంగూ మృతుడి కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట ధర్నా చేసిన సంఘటన గురువారం వరంగల్ జిల్లా ఆరేపల్లిల సమీపంలోని రిలీఫ్ ఆస్పత్రిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.... మహాదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు దాసరి మదునయ్య కంటి ఆపరేషన్ నిమిత్తం రిలీఫ్ ఆస్పత్రికి వెళ్లాడు. వైద్యులు ఎడమ కన్నుకు ఆపరేషన్ చేయగా ఆపరేషన్ వికటించి మృతిచెందాడు. ఠాగూర్ సినిమాను తలపించే రీతిలో ఉదయం నుండి హాస్పటల్ వారు హై డ్రామా చేసి మధ్యాహ్నం తర్వాత మదునయ్య చనిపోయాడని చేతులెత్తేశారు. దీంతో ఆగ్రహించిన మృతుడి కుటుంబీకులు హాస్పిటల్ ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం భార్య దాసరి లక్ష్మి, అతని ఇద్దరు కుమారులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

9మంది పేకాటరాయుళ్ల అరెస్ట్ : ఎస్సై

నవతెలంగాణ-చిట్యాల

నిషేధిత పేకాట ఆడుతూ పట్టుబడ్డ తొమ్మిది మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. మండలంలోని నవాబుపేట గ్రామ పల్లె ప్రకృతి వనం వద్ద గురువారం పక్కా సమాచారంతో సదరు పేకాటస్థావరంపై దాడి చేశారు. చిట్యాల, నవాబుపేట గ్రామాలకు చెందిన ఎండీ రఫి, మేడిపల్లి శ్రీనివాస్, ఎండీ అకీమ్ పాషా, వనం తిరుపతి, దేవునూరి నరేష్, సాదా రాకేష్, పప్పు సురేష్, కలికోట లక్ష్మణ్, జెట్టి కుమార్ లు పేకాటాడుతుండగా పట్టుకొని, వారి నుండి రూ.3200 స్వాధీనం చేసుకు న్నారు. వారిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్ల ఎస్సై తెలిపారు. పేకాట ఆడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం ఆగస్టు 30, 2024 | www.navatelangana.com

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



డ్వాక్రా సంఘాల మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఐకేపీ ఏపీఎం రమేష్ అన్నారు. గురువారం చిల్పూర్ మండలం భారతి మహిళా సమాఖ్య 8వ వార్షిక మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు బ్యాంకు లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, తీసుకున్న రుణాలను బ్యాంకులకు చెల్లించి ఆదర్శంగా నిలవాలన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ మిగులులో ఉందన్నారు. మహిళా శక్తిలో భాగంగా 386పాడిగేదెలు, 100పెరటి కోళ్ల పెంపకం యూనిట్ల కోసం లబ్ధిదారుల ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. 2024- 25ఆర్థిక సంవత్సరం కూడా మిగులు బడ్జెట్‌రావాలని భవిష్యత్తు ప్రణాళిక వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న, మానస,రాధిక, శారద, రమ, సీసీలు, ఎంఎస్‌ఏ వీఓ, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని రాష్ట్ర రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న అన్నారు. మండల పరిధిలోని తానేధార్ పల్లి గ్రామానికి చెందిన ఐలోని సుగుణమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో మెరుగైన చికిత్స కోసం గతంలో సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర చొరవతో గురువారం రూ.1.25లక్షల ఎల్‌ఓసీని బాధిత కుటుంబసభ్యులకు బెలిదే వెంకన్న అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఎన్‌రెడ్డి లింగారెడ్డి, మాజీ సర్పంచ్ గాదె చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ మంతెన ఇంద్రసేనా రెడ్డి, హరిత, చుక్క రమేష్, మంతెన హరీష్, ఆకుల సంధ్య కృష్ణంరాజు, దుంపల పద్మారెడ్డి, కుమారస్వామి, మార్కరాజు, కొమురయ్య, రాజేంద్ర ప్రసాద్, భిక్షపతి, తిరుపతి, ఏలీయా, కిష్టయ్య అనిల్, చంద్రమౌళి, దయాకర్ పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డికి ఘనంగా పార్టీ శ్రేణుల స్వాగతం

నవతెలంగాణ-పాలకుర్తి



కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకొని గురువారం హైదరాబాద్ ఏయిర్‌పోర్టుకు చేరుకోవడంతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితోపాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త హనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, కార్యకర్తలు పూలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గద్దం యాకసోమయ్య, కారుబోతుల శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, బొమ్మగాని భాస్కర్‌గౌడ్, నలమాస రమేష్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, బైకానీ ఐలేష్ యాదవ్, మాదాసు హరీష్‌గౌడ్, సలేంద్ర వెంకటయ్య,పెనుగొండరమేష్, గోనెమహేందర్‌లుస్వాగతం పలికారు.

ఆశాల కార్యకర్తల ఆర్థిక చేయూత



కొడకండ్ల మండలంలోని రామవరం ఆశావర్కర్ స్వరూప అనారోగ్యంతో మృతిచెందగా పీహెచ్‌సీ సిబ్బంది రూ.26,200లు ఆర్థిక సహాయాన్ని ఆమె కుమారుడు అజయ్‌కి అందజేసి మానవత్వాన్నిచాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికృష్ణ విజయ వర్షిని ఏఎన్ ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి కృషి : చైర్మన్ డాక్టర్ రియాజ్

నవతెలంగాణ-జనగామ



జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి కషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ హామీ ఇచ్చారు. గురువారం జనగామ జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని గల గ్రంథాలయాల నిర్వహణతీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ నూతన గ్రంథాలయ శాశ్వత భవన నిర్మాణం అవసరమన్నారు. అందుకోసం తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత పోటీప్రపంచంలో గ్రంథాలయాలను నవీకరణ చేయవలసిన అవసరం ఉందన్నారు. అందుకోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది, అధికారులు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం.సుధీర్, ,లైబ్రేరియన్ లు రామచందర్ నాయక్, కృష్ణ, సిబ్బందితో పాటు అధిక సంఖ్యలో పాఠకులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేసి గొప్పవిజయాలను అందుకోవాలి









- ఈ పర్యటనను జీవితకాలం జ్ఞాపకం ఉంచుకుంటా
- మహోన్నతుల పురిటిగడ్డపై అడుగుపెట్టడం నా అదృష్టం
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- జనగామ జిల్లాలో గవర్నర్ విస్తృతస్థాయి పర్యటన

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్ / జనగామ

చేనేత ఉత్పత్తి కేవలం ఒక వస్త్రం మాత్రమే కాదని, అది ఒక వ్యక్తి తన పరిపూర్ణ సామర్థ్యాన్ని చేరుకోవడానికి చేసిన పోరాటాన్ని ప్రతిబింబించే చరిత్ర అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ పేర్కొన్నారు. జనగామ జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లు శాలువాలు కప్పి, పూల మొక్కలతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను సందర్శించి, పర్యవేక్షించారు. అనంతరం జిల్లాలోని సమీకత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఘనపూర్ (స్టేషన్) కడియం శ్రీహరి, జాయింట్ సెక్రటరీ భవాని శంకర్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, మునిసిపల్ చైర్ పర్సన్ పోకల జమునలతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జాతీయ గీతాన్ని ఆలపించి, జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాకు చెందిన ప్రముఖ కవులు, కళాకారులు, జాతీయ, రాష్ట్ర పురస్కార గ్రహీతలతో సమావేశమ య్యారు. అనంతరం జిల్లా అభివృద్ధి, వివిధ శాఖల సంక్షేమంపై గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ వివరిస్తూ తెలంగాణ ఏర్పడ్డాక ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 2016లో జనగామ జిల్లా ఏర్పడిందన్నారు.

జిల్లాలో 12 మండలాలు ఉండగా, 281 గ్రామ పంచాయతీలు ఉన్నాయన్నారు. 2011 సెన్సస్ ప్రకారం జిల్లాలో మొత్తం 5,34,991 మంది జనాభా కలిగి ఉందన్నారు. పాలకుర్తి సోమలింగేశ్వర స్వామి ఆలయం, చిల్పూర్ లోని బుగులు వేంకటేశ్వర స్వామి దేవాలయం, వల్మిడి రామాలయం, జఫర్‌గఢ్ నరసింహ స్వామి ఆలయం, బమ్మెర పోతన, ఇలా ఎన్నో చారిత్రక కట్టడాలకు జిల్లా నిలయంగామారిందన్నారు. అలాగే పెంబర్తి హస్తకళలు జిల్లాకే తలమానికమని, పెంబర్తి గ్రామం 2023లో ఉత్తమటూరిజం గ్రామంగా యునెస్కో గుర్తింపు పొందిందని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్య, విద్యాశాఖ, ట్రైబల్ వెల్ఫేర్, సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ, ఫిషరీస్, ఉద్యాన వన శాఖ, వెటర్నరీ శాఖ, గ్రామీణాభివృద్ధిశాఖ పరిధిలోని మహిళా శక్తి పథకం, స్వయం సహాయక సంఘాలకు చెందిన పలు అంశాలపై గవర్నర్ సూచనలు చేస్తూ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. అనంతరం ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన సాంతిక కార్యక్రమాలు (పేరిణి, భరతనాట్యం, కూచిపూడి) నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ ఈ సందర్భాన్ని జీవితకాలం జ్ఞాపకముంచుకుంటానని, ఎందరో కళాకారులు, కవులు, రచయితలు, ప్రఖ్యాతిగాంచిన మహెూన్నత వ్యక్తులకు జన్మనిచ్చిన ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారు. సమాజ పరివర్తన రూపకర్తలు, విధివిధాన రూపకర్తలు, ఒకే వేదికపై ఇరువైపులా ఆసీనులై ఉండటం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. సమాజంలోని ఈ రెండు వర్గాలు భుజం భుజం కలిపి పనిచేసినప్పుడే గొప్ప మార్పుని మనం చూడగలమని తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్‌ను అభినందిస్తూ, ఇటువంటి వసతుల కల్పన ద్వారా ప్రజలపై ఆర్థికభారం తగ్గుతుందని, అదే సమయంలో హబ్‌లో పాథాలజిస్ట్ లను నియమించి, నివేదికలను ధృవీకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పచ్చదనాన్ని పెంపొందించడానికి చెట్ల పెంపకం పట్ల తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. చేనేత కార్మికులు ప్రదర్శించిన చీరెలపై ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తూ, చేనేత ఉత్పత్తి కేవలం ఒక వస్త్రం మాత్రమే కాదని, అది ఒక వ్యక్తి తన పరిపూర్ణ సామర్థ్యాన్ని చేరుకోవడానికి చేసిన పోరాటాన్ని ప్రతిబింబించే చరిత్ర అని పేర్కొన్నారు. దేశంలోని అతిపెద్ద కార్యక్రమంలో ఒకటైన స్వచ్ఛ భారత్‌లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ప్రాముఖ్యమైందన్నారు. జిల్లాలో గడిపిన ఈ కొద్ది సమయం తనకెంతో మధురానుభూతిని అందిం చిందని తెలిపారు. ఇక్కడి ప్రజల ప్రేమ, ఆప్యాయతలను, అధికారుల ఆతిథ్యాన్ని అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య మాట్లాడుతూ తనను ఈ ప్రాంతం నుంచి రెండవ మహిళా పార్లమెంటేరియన్ గా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఒకప్పుడు ఈ జిల్లా రాష్ట్రంలో అత్యంత నిరుపేద జిల్లా అని, కానీ ఇప్పుడు రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాగా పేరొందిందని తెలిపారు.ఈ సందర్భంగా ఘన్‌పూర్(స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇతర ప్రాంతాలతో పోలిస్తే జనగామ జిల్లా అనేక ప్రత్యేకతలు కలిగి ఉందన్నారు. నిజాం, అతని అనుచరులకు వ్యతిరేకంగా అనేక విప్లవాత్మక ఉద్యమాలకు, ఆందోళనలకు జన్మస్థలం జనగామ అని, అదే సమయంలో అనేక సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతం అనేక ఉద్యమాలకు కేంద్ర బిందువని, ఈ ప్రాంతంలో మొదలైన ఆందోళనలు, ఉద్యమాలు తర్వాతి కాలంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వ్యాప్తి చెంది రాష్ట్రాన్ని ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలు ప్రేమ, ఆప్యాయతలను పంచుతూ, మంచి సహృదయులని తెలిపారు. జిల్లా చిన్నది అయినప్పటికీ యువశక్తి కలిగిన జిల్లా అని తెలిపారు.అనంతరం జిల్లాకు చెందిన ప్రముఖకవులు, కళాకారులు, ప్రఖ్యాతిగాంచిన జాతీయ, రాష్ట్ర పురస్కార గ్రహీతలతో సమావేశమై మాట్లాడారు. వారి కళలు, సాహిత్యం గురించి గవర్నర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు, కవులు, కళాకారులు, జాతీయ రాష్ట్ర పురస్కార గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం విఫలం

కబ్జాకు గురైనట్లు డాక్యుమెంట్లు ఇచ్చినా పట్టించుకోనివైనం

హైడ్రా తరహాలో స్పందించాలని డిమాండ్

నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, కబ్జాకుగురైన పట్టించుకోవడం లేదని మల్లంపల్లి గ్రామస్తులు ఆరోపించారు. గురువారం మల్లంపల్లికి చెందిన గంగారపు సోమయ్య, గంగారపు సందీప్ కుమార్‌లు మాట్లాడుతూ మల్లంపల్లి గ్రామ శివారులో గల 341 సర్వే నెంబర్లు 15ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని, దీంతో అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని అన్నిరకాల డాక్యుమెంట్లు అందజేసినప్పటికీ రెవిన్యూ యంత్రాంగం అంటే ముట్టనట్లుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణపై రెవిన్యూ అధికారులు మొద్దు నిద్రవిడాలని సూచించారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తులను ఫోన్‌చేసి రమ్మన్నామని వారు రావడం లేదని తహశీల్దార్ బదులు ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని తహశీల్దార్ సూచించారని తెలిపారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు హైడ్రా తరహాలో స్పందించి ప్రభుత్వ భూములను కాపాడుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజధానిలో ఒక న్యాయం గ్రామీణ ప్రాంతాల్లో మరో న్యాయంగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

విచారణకు ఆదేశించా :

శ్రీనివాస్, తహశీల్దార్



మల్లంపల్లిలో 15 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని గత నాలుగు రోజుల క్రితం గ్రామస్తులు ఫిర్యాదు చేశారని తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. మ ల్లంపల్లి ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని ఆరోపణలపై తహసిల్దార్ వివరణ కోరగా గత 20ఏళ్ల క్రితమే మల్లంపల్లి అర్హులైన పేదలకు పట్టాలు ఇచ్చారని, పట్టాలు తీసుకున్నవారు ఎక్కువ భూమిని కబ్జాచేశారని పిటిషన్ దారులు పేర్కొ న్నారని తెలిపారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని ఆరోపణలపై విచారణకు ఆదేశించామని ఆర్ఐ, సర్వేయర్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించామన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కొడకండ్ల : మండలంలోని చెరువునుతండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు జాటోత్ బోర్‌సింగ్ తల్లి పూలమ్మ, వాంకుడోత్ తమర్సింగ్ అల్లుడు రవి అనారోగ్యానికి గురై మృతి చెందగా గురువారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్ ఆ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబాలకు కాంగ్రెస్ ఎల్లవేళలా రెండు దండగా ఉంటుందన్నారు.

రైతుల దరిచేరని యూరియా

- కృత్రిమ కొరతను సృష్టిస్తున్న ఫర్టిలైజర్ యజమానులు
- పట్టించుకోని అధికారులు - అయోమయంలో రైతులు



నవతెలంగాణ-బచ్చన్నపేట

రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రైతులకు అందించాల్సిన ఎరువులను సకాలంలో అందించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం యూరియా అందిస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల మండల కేంద్రంలోని గ్రోమోర్ సేవాకేంద్రం, అలాగే సహకార సంఘం సొసైటీ పరిధికి యూరియా సరఫరా జరుగుతున్నప్పటికీ కత్రిమ కొరత చూపిస్తూ అధిక ధరలకు అమ్ముకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. అలాగే ప్రైవేటుగా నడుపుకుంటున్న ఫర్టిలైజర్ షాపులకు యూరియా సరఫరా కావడం లేదని యజమానులు వాపోతున్నారు. రైతులకు అందించాల్సిన యూరియా ధరను ప్రభుత్వ ధరకు విక్రయించకుండా కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రభుత్వం నుండి లభించే ప్రోత్సాహకాలతో పాటు వారు అధిక ధరలకు అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్నారని ఇక్కడి రైతులు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉంటే కొందరు రైతులు బహిరంగంగా చర్చలు చేస్తుండడంతో ప్రభుత్వం నుండి అందుకునే ప్రోత్సాహకాలు తమకు అందినప్పటికీ తాము ఇలాగే ప్రవర్తిస్తామనే ధోరణిలో ప్రభుత్వం నుండి లబ్ధి పొందుతున్న యజమానులే రైతులతో ఆ రైతు 20 రోజుల క్రితం బుక్ చేసుకున్నాడు, ఈ రైతు 30 రోజుల కింద బుక్ చేసుకున్నాడని షాపుకుయూరియాకు వచ్చే రైతులతో ప్రగల్భాలు పలుకుతూ వారి ముందడమే ఆటోల్లో ఎక్కువ ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండల కేంద్రంలోని రైతులకు ప్రభుత్వం ద్వారా యూరియా అందించి ఆదుకోవాలని పలువరు కోరుతున్నారు.

యూరియా ఇవ్వను అని బహిరంగంగానే చెప్తున్నారు : కుమార్



నేను మండల కేంద్రంలోని ఉన్న గ్రోమోర్ కేంద్రానికి అలాగే సహకార సంఘం సొసైటీ కేంద్రంలో నిత్యం తిరుగుతున్నానని అయినప్పటికీ తనకు యూరియా ఇవ్వకుండా నిరాకరిస్తు న్నారని చాలా ఆవేదనతో చెప్పుకొచ్చాడు. ప్రభుత్వం యూ రియా అందుబాటులో ఉందని చెబుతుంది తప్ప మాలాం టి రైతులకుఅందించే క్రమంలో అధికారుల నిర్ల క్ష్యం వల్లనే ఇక్కడి యజమానులు ఈ రకమైన దోపిడీకి పాల్పడుతున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు.

షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి : సీపీఐ(ఎం)







నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

స్టేషన్‌ఘన్‌పూర్ : రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా అమలుచేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం డివిజన్ కేంద్రంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఎదుట రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీఓ డీఎస్.వెంకన్నకు పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడు తూ ఎన్నికల్లో ఇచ్చిన రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మూడుదఫాలుగా రైతురుణమాఫీ ఇప్పటికీ 50 శాతం కూడా మాఫీ కాలేదని అన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ప్రస్తుతం కేవలం ఐదేళ్ల వరకే రుణమాఫీ చేస్తానడం సరికాదన్నారు.

2014 నుండి బ్యాంకుల్లో అప్పు తీసుకున్న ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్‌చేశారు. నేటికీ రూ.2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ కాలేదని, ఆధార్ పేరుతో రేషన్‌కార్డుల వల్ల కాలేదని వాటి పరిష్కారం కోసం అధికారులతో సర్వేలు జరుగుతున్నాయని, సరైన అధికార యంత్రాంగంలేక జాప్యం అవుతుందని, అందుకోసం ఇతర ప్రభుత్వ శాఖ అధికారుల సహకారంతో తొందరగా సర్వేలు నిర్వహించి రుణమాఫీ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య మండల కమిటీ సభ్యులు దైద రాములమ్మ చిలుముల్ల భాస్కర్, మంద మహేందర్, పొలాసు పరమేష్ శాఖ కార్యదర్శులు మునిగే నర్సింహులు, వంగపండ్ల సోమయ్య చట్ల రాజు, నాయకులు పి పద్మాకర్, నిమ్మల రాజు, పి. సాంబయ్య కకుంభం రాజు, రడపాక యాదగిరి, పింగిలి పెద్దిరెడ్డి, కొమురయ్య, కుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు రైతుల రుణమాఫీని షరతులు లేకుండా రుణమాఫీని పూర్తి చేయాలని సీపీఐ (ఎం)ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ రూ.2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో ఎన్నికల వాగ్దానం చేసి అమలు చేసే దాంట్లో అనేక నిబంధనలు విధించి రైతుల పట్ల రైతుల సంఖ్యను విధింపు చేయడం సరికాదని సరుతలేకుండా రుణమాఫీ చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే బ్యాంకుల్లో దగ్గర రైతుల వివరాలు తీసుకొని తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) మండల కమిటీ సభ్యులు ఎడబోయిన రవీందర్‌రెడ్డి, రామగళ్ల అశోక్, తాడూరి వెంకటమ్మ తాడెం రాములు, బడెంగల బలరాములు, కంత్రి ఐలయ్య, పొన్నాల రాజవ్వ, చక్రం సులోచన,అమ్మరాజు, లక్ష్మి , జేరిపోతుల ఇందిరా, కడప లక్ష్మి, కృష్ణ, తుడుం మధు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం : ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో తహశీల్దార్ వినయలతకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల బాధ్యుడు తూటి దేవదానం మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న రైతులు తేదీ 2014 డిసెంబర్ నుండి 2023 వరకు రెండు లక్షల వరకు పంటరుణాలను తీసుకున్నారు.

ఇప్పటివరకు మాఫి కావడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికలలో చెప్పినారు రైతులను బ్యాంకులలో అనేక ఇబ్బందులు పెడుతున్నారు. బ్యాంకుకు వెళితే వ్యవసాయ అధికారులు సంప్రదించాలని చెప్తున్నారు అక్కడికి వెళ్తే రైతులకు రేషన్‌కార్డు లేదని పట్టాదారు పాసుపుస్తకం సమస్య ఉందని చెబుతున్నారు. రైతులకు వ్యవసాయ భూములకు సంబంధించిన మండలంలో ఎక్కువగా ఉన్నవి రైతులు అనేక సమస్యలకు సతమతమవుతున్నారన్నారు. పెండింగ్లో ఉన్న సమస్య లన్నిటిని పరిష్కరించి రైతులను ఆదుకోవాలని రైతులు పండించిన పంటకు వెయ్యి రూపాయల బోనసును తక్షణమే ఇవ్వాలని అట్లాగే దేవాదుల ప్రాజెక్టు నుండి మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు చెరువులను కుంటలను జలాలతో నింపి ఆదుకోవాలని రెవిన్యూ అధికారులు బ్యాంకు అధికారులనుండి రైతుల లిస్టును తెప్పించుకొని ఏకకాలంలో మాఫీ చేయాలని పాత రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను వెంటనే ఇవ్వాలని రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గోసంగి శంకరయ్య చెన్నూరు ఉప్పలయ్య, మచ్చ వెంకటేష్ , కుంటి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ స్థలానికి హద్దులు నాటి ఫెన్సింగ్ వేయాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని ఆర్టీసీ ఆర్టీసీ స్థలానికి హద్దులు నాటి ఫెన్సింగ్ వేయాలని యూత్ సభ్యులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్టీసీ స్థలాన్ని జఫర్గడ్ యూత్ సభ్యులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ స్థలాన్ని కబ్జాకోర్లు స్వాధీనం చేసుకోవడానికి చూస్తున్నారు. ఆర్టీసీ సంబంధిత స్థలాన్ని కబ్జా చేసుకోవడానికి కబ్జాదారులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు సంబంధిత స్థలానికి హద్దులు నాటి వెంటనే ఫెన్సింగ్ వేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం, కలెక్టర్ స్పందించి ఆర్టీసీ అధికారులకు చెప్పి ఆర్టీసీ స్థలాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ స్థలానికి ప్రహరీ కూడా నిర్మించాలని కోరారు. ఆర్టీసీ స్థలానికి ఆర్టీసీ అధికారులు కానీ, ప్రభుత్వం గానీ వారం రోజులలో ప్రహరీ గోడ నిర్మించి, ఆర్టీసీ స్థలాన్ని కాపాడని పక్షంలో యూత్ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామనిహెచ్చరించారు. బస్టాండ్ కోసం గ్రామ యువత పోరాటం కూల్చివేసిన బస్టాండనీ పునర్నిర్మాణం చేసి ప్రజలకి అందుబాటులోకి తేవాలని పోరాటం. బస్టాండ్ కి సంబంధించిన భూమినీ కాపాడాలి అని యువత పోరాటం. ఈ పోరాటంలో గ్రామ యువకులు రాజు, అరుణ్ కుమార్, శేఖర్, సుధీర్, నరేష్, శ్రీకాంత్, రమేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.





ఎలక్ట్రిక్ వాహనాలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

నూతనంగా మార్కెట్ లోకి వచ్చిన ఎలక్ట్రిక్ వాహనాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని వరంగల్ రోడ్డులో ఎడిఎంఎస్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ షోరూమ్‌ను ఎమ్మెల్యే యశస్విరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాల నుండి పల్లెల వరకు పెట్రోల్, డీజిల్ వెహికల్స్‌ను తలదన్నే రీతిలో అన్ని సౌకర్యాలతో ఎలక్ట్రికల్ వెహికల్స్ దూసుకుపోతున్నాయని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల తో వాతావరణ కాలుష్యాన్ని నివారించొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏడీఎంఎస్ కరీంనగర్, వరంగల్ డిస్ట్రిబ్యూటర్లు ఎ ప్రేమేందర్ రెడ్డి, పివెంకన్న, సందీప్, తొర్రూరు ఏడీఎంఎస్ షోరూం ప్రొఫెసర్ సలుగు రేణుక, డైరెక్టర్ కొమ్మనబోయిన మౌనిక, మున్సిపల్ కౌన్సిలర్ గజానంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకటనారాయణగౌడ్, నరేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,అచ్చిరెడ్డి, ధరావత్ సోమన్న కిషన్ యాదవ్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



'పోలిస్‌స్టేషన్'ను జిల్లా ఎస్పీ తనిఖీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ రూరల్ పోలిస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలిస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలిస్ స్టేషన్ పక్కనే ఉన్న పోలీస్ సబ్సిడరీ క్యాంటీన్‌ను సందర్శించి, దీనిని పోలిస్ సిబ్బంది ఉపయోగించుకోవాలని అన్నారు. పక్కనే ఉన్న పోలిస్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను సందర్శించారు. అనంతరం స్టేషన్‌లోని రికార్డ్స్ పరిశీలించి కేసుల నమోదు స్థితి గతులను తెలుసుకుని పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రసీదు అందించాలని ఎఫ్ఐఆర్‌ను నిష్పక్షపాతంగా నమోదు చేయాలని అన్నారు. పోలిస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేస్తాం అనే నమ్మకం కలిగేలా ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సరవయ్య, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రూరల్ ఎస్ఐ దీపిక, పోలిస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



పండగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

తొర్రూర్ డీఎస్పీ వి సురేష్

నవతెలంగాణ- మరిపెడ

పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని తొర్రూర్ డీఎస్పీ వి సురేష్ అన్నారు. గురువారం మరిపెడ సర్కిల్ పోలిస్ స్టేషన్ పరిధి సీరోలు, చిన్నగూడూర్, మరిపెడ మండలాల గ్రామ పెద్దలు, మత పెద్దలు, నాయకులతో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించి డీఎస్పీ మాట్లాడారు. రాబోయే గణేష్ ఉత్సవాలకు, మిలాద్-ఉన్-నబీ పండుగలకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజకుమార్‌గౌడ్, ఎస్సైలు సతీష్‌గౌడ్, సంతోష్, ఝాన్సీ, నరేష్ పాల్గొన్నారు.



విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని, హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా శాట్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం టగ్ ఆఫ్ వార్ తదితర క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం వెలికి తీయడం కోసం ఆటల పోటీలు నిర్వహించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం ఇస్తుందన్నారు. పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో ప్రోత్సహిస్తే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఆ దిశగా పీఈటీలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం లక్ష్మీనారాయణ, పీడీ ప్రవీణ్‌రెడ్డి, ఇండియన్ స్పోర్ట్స్ నిర్వాహకులు భాస్కర్, జలకం శివకుమార్, ఉమేష్, యాకన్న,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ నీరు విడుదల చేయాలని రైతుల ఆందోళన

నవతెలంగాణ పెద్దవంగర



ఎస్సారెస్పీ నీరు వెంటనే విడుదల చేయాలని మండలంలోని పోచంపల్లి రైతులు గురువారం ఆందోళన చేపట్టారు. సాగునీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను చూపిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఖరీఫ్ సీజన్ లో నీటి విడుదల జరుగుతుందా.. లేదా? అనే విషయంలో స్పష్టత లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో సుమారు వందల ఎకరాల్లో వరి ఎండిపోతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం రెండు పంటలకు సాగునీరు ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని, వెంటనే ఎస్సారెస్పీ నీటి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు సుధగాని మనోహర్, కుందూరు వెంకన్న, మైలపాక యాకయ్య, మైలపాక వెంకటసోములు, కుందూరు మల్లయ్య, తండాల శోభన్, వెంకన్న, ఐలుమల్లు, యాక బిక్షం, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

గైర్హాజరైన వైద్యులకు మెమోలు జారీ చేయాలి

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణం ఈదులపూసపల్లిలో గైర్హాజరైన డాక్టర్లకు మెమోలు జారీ చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ ఆదేశించారు. గురువారం మహబూబాబాద్ పట్టణం 1వ వార్డు ఈదుల పూసపల్లి పీహెచ్‌సీని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ నిర్వహించి విధ్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలోని పలు రికార్డులను పరిశీలించారు. రికార్డులు చూస్తే డాక్టర్లు అందరూ హాజరైనట్టు ఉందని, కానీ, వైద్యులు ఇక్కడ ఎవరూ లేకపోవడం పట్ల మండిపడ్డారు. వైద్యులకు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో వారి పై చర్యలు ఉంటాయని అన్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ విష జ్వరాలు వస్తుండడంతో వైద్యులు ప్రజలకు అందుబాటులో లేకుండా, విధులకు రాకుండా ప్రజలను ఇబ్బందులను గురి చేస్తున్న వైద్యులకు మెమోలు జారీచేసి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రతి ఇంటికి వెళ్లి జ్వరపీడితులు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వారికి మెరుగైనక వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎలాంటి షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలి



వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో

నవతెలంగాణ-తొర్రూరు

రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రూ. 2లక్షలు రుణమాఫీ చేయాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. తొర్రూర్ మండల కేంద్రంలో వామపక్ష పార్టీలు సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో గురువారం గాంధీ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. అక్కడేనండి తాసిల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. తాసిల్దార్ వినోద్ కుమార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం వామపక్ష పార్టీల జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఒమ బిక్షపతి, ముంజపల్లి వీరన్న, ఉడుగుల లింగయ్య మాట్లాడారు. రాష్ట్రంలో 42 లక్షల రైతు కుటుంబాలకు రూ.31 వేల కోట్లు మంజూరు చేసి ప్రతీ రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని కోరారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా సాధించేవరకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతు సమస్యలు ప్రభుత్వాలు పరిష్కరించకుంటే పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. వామపక్ష పార్టీల నాయకులు ఎండి యాకుబ్, బండపల్లి వెంకటేశ్వర్లు, ఆలకుంట్ల సాయిలు, బంధు మహేందర్ లక్ష్మణ్, గుద్దేటి సాయి మల్లు, కొత్త వెంకటిరెడ్డి, లక్ష్మణ్, ఉడుగుల రాములు, బోర స్వామి, సగ్గెం యాకయ్య, యాకూబ్, మట్టపల్లి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని, ఎలాంటి షరతులు లేకుండా అట్టడుగున్న రైతుకు రుణమాఫీ అందించాలని రైతు రుణమాఫీ రైతు భరోసా సాధించేవరకు రైతాంగం ఐక్యమత్యంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పిలుపునిచ్చారు. గురువారం మహబూబాబాద్ మండలం అమనగల్ సిండికేట్ బ్యాంక్ వద్ద పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు. 2020లో కేంద్ర బీజేపీ సర్కార్ విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి రైతు మోటార్లకు మీటర్లు బిగించాలని యోచిస్తుందన్నారు. బిజెపి రైతాంగ వ్యతిరేక విధానాలకు పై సంఘటితంగా రాజకీయాల కతీతంగా ఉద్యమించాలన్నారు. మండల కమిటీ సభ్యులు ఇస్లావత్ జోగ్యనాయక్, నాగవెల్లి సురేష్ చందు, తులసియా. పూజారి వెంకటయ్య, వీరన్న పూలమ్మ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి : సీపీఐ(ఎం), రైతుసంఘం

నవతెలంగాణ-మహబూబాబాద్



రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ హామీని నిలబెట్టుకోవాలని, ఎలాంటి షరతులు లేకుండా రైతుకు రుణమాఫీ అందించాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి మల్లెడి కోటయ్యరైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం కురవి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలన్నారు. రుణమాఫీ అందేంత వరకు రైతుల పక్షాన పోరాడుతామన్నారు. మండల కమిటీ సభ్యులు జంగం ఉప్పలయ్య,కట్ల కష్టయ్య, చెలగొల్ల మల్లయ్య,నాయకులు మాల్సూర్, నరసింహారావు, మద్దెల సుభద్ర, అనసుర్య బాలు, బాలాజీ, రామచంద్ర పాల్గొన్నారు.

తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటిం చిన రెండు లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని, 2015 నుండి ప్రభుత్వం ప్రకటించిన 2023 వరకు రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని వ్యవసాయశాఖ అధికారికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నంబూరి మధు, మండల కార్యదర్శి మక్కెన తిరుపతిరావు మాట్లాడుతూ.. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. దశల వారీగా రుణాలు మాఫీ చేస్తూ తుది దశలో పూర్తి స్థాయిలో అర్హత కలిగిన రైతులకు రుణాలు మాఫీ కాలేదని, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు పూటకొక ప్రకటన చేస్తూ రైతులను గందరగోళ పరిస్థితులకు నెట్టేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో అర్హులైన రైతులకు 100 లో 60 శాతం మందికి మాత్రమే మాఫీ అయ్యాయని, మిగతా రైతులకు కొత్త కొత్త ఆంక్షలు, నిబంధనలను పెట్టి మాఫీ జరగకుండా చేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. రైతాంగంలో కొంత మందికి పట్టాలు కాలేదని అప్పుడున్న పరిస్థితులలో పహాణీ మీద రుణాలు ఇచ్చారని అలాంటి రుణాలు మాఫీకి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. బ్యాంకులలో రెండు లక్షల కంటే అసలు వడ్డీ కలిపి దాటితే వడ్డీ కడితేనే రుణమాఫీ వర్తిస్తుందని అనడంతో రైతుల్లో ఆందోళన పెరిగిందని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో రైతులు తమ రుణాలు మాఫీ అవుతాయో లేదో అని ఆవేదనలో ఉన్నారని అన్నారు. ఇందులో రేషన్ కార్డు లేదా ఆధార్ కార్డు అనే షరతులు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త రుణాలు పెట్టుబడి ఖర్చు పెరిగినందున పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ డబ్బులు వర్తింపజేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాల7యం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ కోడి చింతల రాజుకు వినతిపత్రం అందజేశారు. ఎస్బిఐ బ్యాంకు ముందు ధర్నా నిర్వహించి బ్యాంకు మేనేజర్ లావుడ్య శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందించారు. గ్రామంలో రుణమాఫీ ఆయిన లబ్ధిదారుల జాబితాను గ్రామపంచాయతీలలో పెట్టాలని అన్నారు. బ్యాంకులో విడుదలవారీగా సమయపాలన నిర్ణయించి ఒక్కొక్క గ్రామాన్ని ఒక్కరోజుగా నిర్ణయించి రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. నాయకులు ఇసంపెల్లి సైదులు, పెరుమాండ్ల బాబుగౌడ్, తోట నరసయ్య, భిక్షపతి, మంగ్య పుల్లయ్య, యాకాంతం తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా తెలుగు భాష దినోత్సవం

నవతెలంగాణ-మహబూబాబాద్

శుభోదయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గురువారం సంస్థ కార్యాలయంలో తెలుగు వ్యవహారిక భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదట ఆచార్య గిడుగు రామమూర్తి పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సంకెపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నాడు బ్రిటీష్ పరిపాలనలో తెలుగు భాష గొప్పదనం, మాధుర్యం అందలేదని అన్నారు. ఆచార్య గిడుగు రామమూర్తి మహెూద్యమం వల్ల తెలుగు వ్యవహారిక బాషకు గుర్తింపు వచ్చిందన్నారు. లక్ష్మీకాంతారావు, రాజేంద్ర ప్రసాద్ పుష్పరాజ్, సత్యరాజ్ శ్రీనివాస్, కవిత, రమ్య, వినీదర, దీపిక పాల్గొన్నారు.

నెల్లికుదురు : నెల్లికుదురులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం తెలుగు భాషా దినోత్సవాన్ని, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెలుగు కవి గిడుగు వెంకటరామ్మూర్తి, హాకీ క్రీడాకా రుడు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పిం చారు. అనంతరం కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడారు. గిడుగు వేంకట రామ్మూర్తి తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు ఎనలేని కృషి చేశారని ఆయన సేవలు కొనియాడారు. ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుల్లో ధ్యాన్ చంద్ ఒకడని, భార తదేశానికి హాకీలో 1928, 1932, 1936 ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బం గారు పతకాలు సాధించి పెట్టాడని ఆయన సేవలు కొనియాడారు. అనంతరం తెలుగు అధ్యాపకుడు దూపటి శ్రీనివాస్‌ను, కళాశాల స్పోర్ట్స్ ఇన్‌చార్జి ఎనమాల సుధాకర్‌ను సత్కరించారు.కళాశాల అధ్యాపకలు ముక్కెర ప్రకాష్ బాబు, బంటు కవిరాజు, భూక్యా నాగేశ్వరావు, పెద్దూరి వెంకటేశ్వర్లు, కక్కెర్ల రామ్మూర్తి, దూపటి శ్రీనివాస్, ఎనమాల సుధాకర్, కందికొండ బాబు, దేశెట్టి యాకన్న, కొత్తా సుభాష్, అధ్యాపకేతర బందం ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.



వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-గూడూరు



తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని అయోధ్య పురం, తీగలవేణి ఉన్నత పాఠశాలలో వ్యాసరచన, సాహిత్య కార్యక్రమాలను ని ర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు చిమ్మపూడి ఫౌండేషన్ ద్వారా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఫారూఖ్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు షాహిద్ అలీ, తెలుగు ఉపాధ్యాయు లు వెంకటయ్య, పవన్, శ్రీనివాస్, చంద్రమౌళి, ధర్మ, మహేందర్, పురుషోత్తం, సాంబయ్య, సంపత్, రమాదేవి, జ్యోతి, రాణి జగదీశ్వర్ పాల్గొన్నారు.

జేవీవీ మండల అధ్యక్షులుగా సుందర్‌కుమార్

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన జన విజ్ఞాన వేదిక మండల మహసభలో మండల అధ్యక్ష,కార్యదర్శులుగా మాచర్ల సుందర్‌కుమార్, డాక్టర్ యు శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జేవీవీ జిల్లా కార్యదర్శి ఆర్‌వి ప్రసాద్‌రావు మాట్లాడుతూ ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, స్వయం సమృద్ధి కోసం సైన్స్ నినాదంతో జన విజ్ఞాన వేదిక పని చేస్తుందని తెలిపారు. ప్రజలను మూఢ నమ్మకాల నుండి చైతన్యం వైపు నడిపించే విధంగా జేవీవీ కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. పాఠశాల,కళాశాల దశల నుండే విద్యార్థులకు ప్రయోగాత్మక బోధనకు అవకాశం కల్పించాలని కోరారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించిన నేటి అధునిక యుగంలో ప్రజలలో మూఢ నమ్మకాలు ఉండటం శోచనీయం అన్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షు లుగా ఎస్ జీనత్‌కుమార్, గౌరవ సలహాదారులుగా ఎ.అప్పయ్య,7 ఉపాధ్యక్షులుగా జె.వీరన్న, సహాయ కార్యదర్శిగా ఎం దేవేందర్ రెడ్డి, చెకుముకి కన్వీనర్‌గా జె వీరస్వామి, హెల్త్ పి శ్రీనివాస్, కల్చరల్ కన్వీనర్‌గా డి శ్రీను, విజయ, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జోరుగా ఆరోగ్య శిబిరాల నిర్వహణ

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

పీహెచ్‌సీ డాక్టర్ గుగులోత్ రవినాయక్

నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మండలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందడంతో జోరుగా ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోత్ రవినాయక్ తెలిపారు. పరిసరాల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరికి అవసరం అన్నారు. గురువారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో పురుషోత్తమాయగూడెం,ఇటుకలగడ్డతండా, మున్సిపాలి టీ పరిధిలో ఎస్టి బాయ్స్ హాస్టల్, కూన్య తండా లో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ శిబిరాల్లో 150 మంది కి రక్త నమూనాలు సేకరించిన పరీక్షించి మందులు పంపిణి చేయడం జరిగిందన్నారు. ప్రజలు ముఖ్యం గా పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, ఈగలు, దోమలు అవాసాలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,స్వచ్ఛమైన నీరు వెచ్చని మీరుత్రాగాలని, ఆహార పదార్థాలు వేడిగా ఉన్నపుడే తినాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అన్ని



రకాల పరీక్షలు ప్రతి రోజు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఆరోగ్య శిబిరాలను ప్రజలు అందరు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, మల్టీ లెవల్ హెల్త్ ప్రొవిడర్లు సాయిశ్రీ, అఖిల, సిరి, హెల్త్ సూపెర్వైసోర్ కష్ణ, ఆచార్యులు, లక్ష్మి, ఏఎన్ఎమ్స్, పద్మ సరళాదేవి, రాములమ్మ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ పక్కాగా చేపట్టాలి

రుణమాఫీ కానీ రైతుల వివరాల సేకరణ

జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల

నవతెలంగాణ-పెద్దవంగర:

రుణమాఫీ కానీ రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం పక్కాగా చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కొనసాగుతున్న కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. రుణమాఫీ కాని రైతులతో మాట్లాడి, వారి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 2 లక్షల రైతు రుణమాఫీకి అర్హత కలిగి రుణమాఫీకి నోచుకోని రైతుల ఇబ్బందులు గుర్తించిన ప్రభుత్వం పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. అర్హులై ఉండి, రేషన్ కార్డు లేక, లేదా ఇతర కారణాలతో రుణమాఫీ వర్తించని రైతుల వివరాలు నమోదు చేసేందుకు వ్యవసాయ శాఖ రైతుభరోసా పంట రుణమాఫీ యాప్ ను రూపొందించిందని



తెలిపారు. వ్యవసాయశాఖ అధికారులు రుణమాఫీ వర్తించని రైతుల ఇళ్లకు వెళ్లి సమాచారాన్ని తెలుసుకుని ఆ యాప్‌లో వివరాలను నమోదు చేస్తున్నారని చెప్పారు. కాగా రుణమాఫీకి సంబంధించి రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అర్హత కలిగి రుణమాఫీ జరగని రైతుల నుంచి వ్యవసాయశాఖ అధికారులు ఫిర్యాదులు స్వీకరిస్తున్నారని అన్నారు. రైతులకు అవసరమైన సూచనలు ఇచ్చేందుకు, వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు మండల వ్యవసాయ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం పోచంపల్లి గ్రామంలోని రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, పలు సూచనలు చేశారు. వ్యవసాయ సాగులో రైతులు అధికారుల సూచనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి, ఏఈవోలు యశస్విని, విశ్వశాంతి, రవి రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. పర్వతగిరి మండలం లోని కల్లెడ పీఏసీఎస్ పంక్షన్ హాల్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సీఎం రేవంత్ రెడ్డి రూ.1 లక్ష రూపాయలను మంజూరు చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని, దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేశారన్నారు.బంగారు తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజును పీఏసీఎస్ ఛైర్మన్ మనోజ్ కుమార్ శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ టి. వెంకటస్వామి, ఆర్ఐలు భారతి, కస్నా నాయక్, ఎంపీవో పాక శ్రీనివాస్, సొసైటీ ఛైర్మన్ లు ఎం మనోజ్ కుమార్, దేవేందర్, డైరెక్టర్లు గంగాధర్రావు, గోపాల్ రావు, రంగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం కేసులో వరంగల్ కోర్టు సంచలన తీర్పు

ఎసిపి నదిరామ్ నాయక్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరానికి చెందిన ఏడేండ్ల బాలికను చాక్లెట్ కొనిస్తానని మోటార్ సైకిల్‌పై తీసుకొని మార్గమధ్యలో చెట్లపొదలలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి వరంగల్ కోర్టు 20ఏండ్ల జైలు శిక్ష, రూ.20వేల జరిమానా విధించారు. 2019లో మట్టెవాడ పోలీస్ స్టేషన్లో తగు చర్య నిమిత్తం ఫిర్యాదు చేయడంతో అప్పటి సీఐ ఎల్ జీవన్‌రెడ్డి ఫోక్సో చట్టం ప్రకారంగా కేసు నమోదు చేయగా తదుపరి దర్యాప్తు నిమిత్తం అప్పటి వరంగల్ ఏసిపి చంద్రయ్య ఈ కేసులో పూర్తి విచారణ జరిపి సాక్షా దారాలు సేకరించి నిందితుడైన ప్రభుచరణ్‌ను పట్టుకొని కోర్టులో చార్జీదాఖలు చేయడం జరిగిన విషయం విదితమే. ప్రస్తుత వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా ప్రత్యేక చొరవ తీసుకొని వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్, మట్టెవాడ సీఐ గోపి అభ్యర్థన మేరకు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సత్యనారాయణను ప్రత్యేక ప్రాసిక్యూషన్‌గా నియమించినారు. ఈ కేసులో సాక్షాదారులను పరిశీలించి వాదోపవాదాలను విన్న తర్వాత వరంగల్ జిల్లా ఫాస్ట్ ట్రాక్ ట్రాక్ ప్రత్యేక న్యాయ స్థానం-రెండవ అదనపు స్పెషల్ వరంగల్ న్యాయమూర్తి మనీషా శ్రవణ్ సంచలనాత్మకమైన తీర్పు వెలువరించారు. ఈ కేసు విచారణలో నేరం రుజువైనందునం సదరు ముద్దాయికి 20ఏండ్లు జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధించినారు. బాధితురాలికి రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించేలా భరోసా న్యాయధికారులకు సూచించారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మర్రి వాసుదేవరెడ్డి వినిపించారు. కేసు విచారణలో ప్రత్యేక చొరవ తీసుకున్న హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కోర్టు కానిస్టేబుళ్లను సీపీ, డిసిపి సెంట్రల్ జోన్ సలీమా, ఎసిపి వరంగల్ నందిరాంనాయక్ ప్రత్యేకంగా అభినందించారు.

పూణేలో ఐఎఫ్టీయూ 8వ జాతీయ మహాసభలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

సెప్టెంబర్ 1,2వ తేదీల్లో పూణే నగరంలో జరుగుతున్న భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) జాతీయ 8వ మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆరేల్లి కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం వరంగల్ నగరంలో మహాసభ వాల్ పోస్టర్‌ను ఐఎఫ్టియు నాయకులతో కలిసి ఆరెల్లి కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పోరేట్ శక్తులకు అప్పగించి శ్రామిక వర్గాన్ని కోలుకోలేని దెబ్బతీశాడని మండిపడ్డారు. కార్పొరేట్ సంస్థలకు ఎర్రతీవాచి పరుస్తూ కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు. శ్రామికుల శ్రమను పెట్టుబడి దారులు దోచుకునేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన చట్టాలను తయారు చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ అసంఘటిత కార్మికులను పట్టించుకున్న నాధుడే లేడన్నారు. కేంద్రం తెచ్చిన నూతన చట్టాలకు రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతూ కార్మిక వర్గాన్ని నీరుగారుస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై శ్రామిక వర్గం పోరాడవలసిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు అప్పారావు, మహేందర్, కన్నయ్య రాజేష్, వెంకటేశ్వర్లు, సుధాకర్, అమరేందర్, మధు, యాకలక్ష్మి పాల్గొన్నారు.

తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ కాశిబుగ్గ

నగరంలోని లేబర్ కాలనీ ప్రాంతానికి చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో గురువారం గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి మరియు తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గిడుగు వెంకట రామ్మూర్తి చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష అభివృద్ధికి, ప్రాచీన హోదా కోసం గిడుగు రామ్మూర్తి ఎంతో కృషి చేశారని కొనియాడారు. తెలుగు భాషను మరింత పటిష్టపరిచేందుకు మనమంతా పాటుపడాలన్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు 'అనర్గళంగా తెలుగు ఉచ్చరణ" అనే పోటీని నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ, సర్వేపల్లి విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో రోటరీ క్లబ్ అంకుర వరంగల్ సహకారంతో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, రోటరీ క్లబ్ వరంగల్ అధ్యక్షుడు మహమ్మద్ అలీ జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ పాల్గొని పాఠశాలలో స్వతంత్ర సమరయోధుల విగ్రహ ఆవిష్కరణ చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి జక్కుల సుభాష్, కోశాధికారి పుల్లూరి శ్రీధర్, ఏఏపిసి చైర్మన్ కనకం అనూష, పాఠశాల శాశ్వత దాత గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, రోటరీ క్లబ్ సభ్యులు నక్కిరెడ్డి మహేందర్, కందగట్ల నాగరాజు, శోభారాణి, రాంబాబు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

పాఠశాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కందకట్ల ప్రకాష్

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆర్ డి ఎఫ్ పాఠశాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కందకట్ల ప్రకాష్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం ఆర్డిఎఫ్ రోల్లకల్ పాఠశాలలో క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో క్రీడలు, సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాఠశాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కందకట్ల ప్రకాష్, కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాషబోయిన రాములు, అసిస్టెంట్ హెడ్మాస్టర్ రమేష్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు మరియు ఇతర రంగాలలో కూడా ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పిఈటి సురేష్, సునిల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసెంబ్లీ స్పీకర్‌కు టీపీఎస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్‌లో తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను గురువారం పర్వత గిరి మండలంలోని గోపనపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జన్ను నరసయ్యతో పాటు వికారాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు కలెక్టరేట్‌లో ధ్యాన్‌చాంద్ జయంతి

నవతెలంగాణ-ములుగు

కలెక్టరేట్ కార్యాలయంలో నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా హాకీ లేజేంట్ మేజర్ ధ్యాన్‌చాంద్ జయంతి పురస్కరించుకొని గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చందు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో క్రీడల శాఖ అధికారి తుల రవి, కలెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్, క్రీడల శాఖ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలోని కొడిశల ప్రభుత్వ గిరిజన బాలురు ఉన్నత ఆశ్రమ పాఠశాలలో హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు ప్రధానోపాధ్యాయులు తోలెం దేవదాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తోలెం దేవదాస్ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి, ఆయన నిజ జీవితంలో జరిగిన సంఘటన గుర్తు చేశారు. హాకీ క్రీడల్లో 8స్వర్ణ పథకాలు సాధించి పెట్టారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజ్మీరా రవీందర్, ఆలం జగపతిరావు, యలం ఆదినారాయణ, దేవుల, నాలి వెంకటేశ్వర్లు, దుబ్బ ధర్మరాజు, పెనక సుధాకర్, కంటెం శేషు, సోలం సాంబయ్య, జిగట భాస్కర్, నారాయణ, ఏఎస్ఎం సుధారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు

రూ.4లక్షల రివార్డు అందజేసిన సీపీ

నవతెలంగాణ-వరంగల్



నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏరియా కమిటీ సభ్యుడు, సెంట్రల్ కమిటీ సభ్యులు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్, మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ అలియాస్ సోనుదాదాల వ్యక్తిగత సహాయకుడిగా పని చేసిన బుజగుండ్ల అనిల్ అలియాస్ క్రాంతికిరణ్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట గురువారం లొంగిపోయాడు. ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా వివరాలు వెల్లడించారు. వరంగల్ జిల్లా, నల్లబెల్లి మండలం, అర్షనపల్లి గ్రామానికి చెందిన అనిల్ అలియాస్ క్రాంతి కిరణ్ (31)తల్లిదండ్రులు ఇద్దరు కూడా గతంలో అప్పటి పీపుల్స్‌వార్ గ్రూప్‌లో పని చేసి ఇరువురు మరణించడంతో అనిల్‌ను తాతయ్య, నాయనామ్మలే పెంచారు. అనిల్ హైదారాబాద్‌లో ఎల్.ఎల్.బి. చివర సంవత్సరం చదువుతున్న సమయంలో మావోయిస్టు అనుబంధ సంస్థ డి.ఎస్.ఈయు విభాగంలో చేరి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు అధ్యక్షుడిగా పని చేసాడు. ఇదే సమయంలో అనిల్ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బడే చొక్కరావు ప్రోత్సహంతో 2021లో మావోయిస్టు పార్టీలో చేరాడు. పార్టీలో చేరిన మావోయిస్టు అనిల్ కొద్ది రోజులు కేంద్ర కమిటీ సభ్యులు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న, కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్‌ల వద్ద వ్యక్తిగత సహాయకుడిగా పని చేసాడు. అనంతరం 2023 సంవత్సరంలో పార్టీ ఆదేశాల మేరకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం మడ్ ఏరియా కమిటీ సభ్యుడుగా బాధ్యతలు చేపట్టాడు. ఈ సమయంలో అనిల్ సెంట్రల్ కమిటీ సభ్యుడు,సెంట్రల్ రీజినల్ బ్యూరో కార్యదర్శి మల్లోజుల వేణుగోపాల్, అలియాస్ సోను ఆధ్వర్యంలో మావోయిస్టు పార్టీ ప్రచారకర్తగా కూడా 2023 నవంబర్ వరకు పని చేసాడు. చివరగా మావోయిస్టు పార్టీ నాయకత్వం ప్రస్తుత సంవత్సరం జులై మాసంలో అనిల్‌ను తెలంగాణ రాష్ట్ర కమిటీలో ఏరియా కమిటీ సభ్యుడిగా నియమించింది. ఇదే సమయంలో గత జులై మాసం 19వ తేదిన బీజాపూర్ జిల్లా పరిధిలోని సిమలదొడ్డి గ్రామ ఆటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో అనిల్ ప్రత్యక్షంగా పాల్గొన్నాడు. ఈ ఎదురుకాల్పుల్లో మవోయిస్టు దులా మరణించాడు. దీంతో గత జులై చివరి వారంలో అనిల్ తిరిగి మరోమారు మావోయిస్టు పార్టీ మరోమారు కేంద్ర కమిటీ సభ్యుడైన కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్, మల్లోజుల వేణు గోపాల్ అలియాస్ అభయ్ అలియాస్ సోను దాదాల వ్యక్తిగత సహాయకుడిగా వారి ల్యాప్‌టాప్‌ను ఉపయోగిస్తూ అగ్రనేతల ఆదేశాల మేరకు మావోయిస్టు పార్టీకి సంబంధించిన పత్రికల్లో కథనాలు, వ్యాసాలు, వీడియోలు, ఇంటర్నెట్ అనుబంధ కార్యకలపాలు నిర్వహించేవాడు. మావోయిస్టు పార్టీలో రెండు సంవత్సరాలకు పైగా పని చేసిన అనిల్ గత కొద్ది రోజులుగా నరాలకు సంబం ధించిన వ్యాధి సమస్యతో పాటు మావోయిస్టు పార్టీకి ప్రజల నుండి ఎదురౌవుతున్న వ్యతిరేకత, ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకాలకు అకర్షితుడై జనజీవన స్రవంతిలో కలిసేందుకు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందన్నారు. లొంగిన పోయిన మావోయిస్టు సభ్యుడు అనిల్‌పై ప్రభుత్వం నాలుగు లక్షల రూపాయల రివార్డు ప్రకటించిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రటించిన రివార్డును నాలుగు లక్షల రూపాయల చెక్కును లొంగినపోయిన మవోయిస్టుకు పోలీస్ కమిషనర్ అందజేశారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాయపర్తి గురుకులంలో గందరగోళం

- గత ఇంచార్జ్ ప్రిన్సిపాల్ హయాంలో అనేక అవకతవకలు
- రెగ్యులర్ ఉద్యోగిని కులం పేరు పెట్టి దూషించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి
- గుట్టు చప్పుడు కాకుండా డీసీఓ, జెడ్ఓ విచారణ

నవతెలంగాణ-రాయపర్తి



రాయపర్తి మండల కేంద్రం శివారులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలకు రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరు ఉంది. జోనల్ గేమ్స్ తదితర శిక్షణ శిబిరాలను ఈ గురుకులంలోనే నిర్వహిస్తూ ఉంటారు. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారికి ఆనుకొని విశాలమైన భవనాల సముదాయం, క్రీడాకారులకు అనువైన క్రీడా ప్రాంగణంతో కూడిన గురుకులం సుమారు 20ఏండ్లుగాఉత్తమ ప్రఖ్యాతగా నిలుస్తుంది. అలాంటిది గత కొంతకాలంగా గురుకుల హాస్టల్ లో పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల నడుమ గందరగోళం నేలకోట్టుంది. హాస్టల్లో అనేక అవకతవగాలకు ఆజ్యం పోసిన వ్యక్తి రాయపర్తి నుండి నర్సంపేట బాయ్స్ హాస్టల్‌కు బదిలీపై వెళ్లిన ఇంచార్జ్ ప్రిన్సిపాలే అని పలువురు ఉద్యోగస్తులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. హాస్టల్ మెయింటెనెన్స్, శానిటేషన్, ఎలక్ట్రిషన్ తదితర అవసరాల కోసం ప్రభుత్వ యంత్రాంగం పంపించే డబ్బులల్లో చరణ పనిచేసి బారాన డబ్బులు అడ్డగోలుగా దోచుకున్నట్లు విశ్వసనీయ సమాచారం..! మెయింటెనెన్స్ డబ్బుల వివరాలు, స్విపింగ్ టెండర్ సమాచారం యొక్క వివరాలను ప్రస్తుత ప్రిన్సిపాల్ ని కోరగా ఇవ్వలేమంటూ బాహాటంగా చెప్పడంతో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. 2014 నుండి ఇప్పటివరకు ఔట్సోర్సింగ్ ఉద్యోగురాలిగా పనిచేస్తున్న ఒక ఉద్యోగి అగ్రకులం అనే గర్వంతో రెగ్యులర్ ఉద్యోగాస్తుని అనేక రకాలుగా అవమానాలకు గురిచేస్తూ చివరికి కులం పేరు పెట్టి దూషించినట్లు తెలుస్తుంది. దాంతో ఆ ఉద్యోగస్తుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దాంతో ఆ ఉద్యోగిరాలు మరుసటి రోజు విషయం తెలుసుకుని ఆమె సైతం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ తతంగం అంత గత నాలుగు రోజులుగా నడుస్తున్న క్రమంలో గురువారం డిసిఓ, జెడ్ఓ గురుకుల హాస్టల్‌కు విచ్చేసి గుట్టు చప్పుడు కాకుండా విచారణ చేపట్టారు. విచారణ వివరాలను మీడియా మిత్రులు తెలుసుకునే ప్రయత్నం చేయగా సంబంధిత అధికారులు మొఖం చాటేసారు. రహస్యపు విచారణ, మెయింటెనెన్స్ డబ్బుల వివరాలు తెలుపకపోవడం వంటి తీరు చూస్తే మండల ప్రజల్లో మరిన్ని ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. గత ఇంచార్జి ప్రిన్సిపాల్ వ్యవహారం కథలు రోజుకొకటి వెలుగులోకి రావడం కోసం మెరుపు.

పీహెచ్‌సీలో హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించాలి

టీబీ, ఎయిడ్స్-లెప్రసీ, కీటక జనిత నియంత్రణ అధికారి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భవ్య

నవతెలంగాణ-ములుగు



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హెచ్ఐవి టెస్టులు తప్పనిసరిగా చేయాలని టీబీ, ఎయిడ్స్ - లెప్రసీ, కీటక జనిత నియంత్రణ అధికారి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భవ్య తెలిపారు. జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయ మీటింగ్ హాల్‌లో టీజీఎస్ ఏసీఎస్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశానుసారం గురువారం హెచ్ఐవి స్క్రీనింగ్ మీద, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ప్రోగ్రాం నోడల్ పర్సన్స్, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లో పనిచేస్తున్న ఎంఎల్హెచ్పి లకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి టీబి, ఎయిడ్స్ -లెప్రసీ, కీటక జనిత నియంత్రణ అధికారి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భవ్య మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో హెచ్ఐవి టెస్టులు తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఎంఎల్హెచ్పిఎస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నోడల్ పర్సన్స్, ఆయుష్మాన్ భారత్ మందిర్లలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవుట్ పేషెంట్ సేవలకు వచ్చిన పేషెంట్స్ లలో 20 శాతం మందికి హెచ్ఐవి టెస్టులు చేయాలని, ట్రెనింగ్ లో వారికి చెప్పారు. ఈ ట్రెనింగ్ కార్యక్రమంలో డిపిఎంఓ సాంబయ్య సంజీవరావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు, సిపిఎం, సిఎస్ఓ ఎంఎల్ హెచ్పిఎస్, పిహెచ్సి నోడల్ పర్సన్స్ పాల్గొన్నారు.

ఆడపిల్లల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపాలి

జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్‌లు భవాని దయాకర్

నవతెలంగాణ-పర్వతగిరి



బాలికా సంఘాల ఏర్పాటుతో ఆడపిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలని డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్‌లు మునిగాల దయాకర్,భవాని సూచించారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో గురువారం బందావన మండల మహిళా సమైక్య కార్యాలయంలో స్నేహ కార్యక్రమాలపై గ్రామస్థాయి ట్రేనర్లకు ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 11 నుండి 19ఏండ్ల లోపు కౌమర దశ బాల బాలికలకు వయసుతో పాటు శరీరంలో వచ్చే మార్పులు, వారి ఎదుర్కొనే పలు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించవలసిన బాధ్యత శిక్షకుల పై ఉందన్నారు. బాలికల బాలికల సంఘాలే దేశానికి రేపటి బంగారు భవిష్యత్తుకి పునాది రాళ్ల కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఐసిడిఎస్ సిడిపిఓ దేపోరా, ఏపీఎంలు అశోక్, వేణు, సుధాకర్, సీసీలు మాస్టర్ ట్రేడర్స్ గోలి కొమురయ్య, రమేష్, అనిల్, మండల సమైక్య ప్రతినిధులు అరుణ, సునీత, వివిధ గ్రామాల గ్రామస్థాయి ట్రేనర్స్ వివోఏలు తక్కలపల్లి పద్మావతి, కత్తి స్రవంతి, పద్మ కవిత, జ్యోతి, కొండేటి సుమన్ బాబు, సుజాత, మంజుల, స్వరూప, రమా తదితరులు పాల్గొన్నారు.



వైద్య సిబ్బందికి ఎయిడ్స్‌పై శిక్షణ

నవతెలంగాణ-వరంగల్

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డిప్యూటీ డీఎంహెచ్ ఓ డాక్టర్ గోపాల్‌రావు ఆధ్వర్యంలో సిబ్బందికి ఎయిడ్స్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ దావఖానాలతో పాటు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా కూడా ఎయిడ్స్ పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎవరికైనా ఎయిడ్స్ లక్షణాలు ఉన్న, అనుమానం ఉన్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాల వద్ద పల్లె దవఖానాలలోనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎయిడ్స్ అంటు రోగం కాదని, అంటించుకునే రోగమని అన్నారు. ఎయిడ్స్ గురికాకుండా ప్రజలలో సరైన అవగాహన కల్పించాలన్నారు. శిక్షణానంతరం ప్రజలకు గ్రామాల్లో అవగాహన కల్పిస్తూ, పరీక్షలు చేస్తూ, చికిత్సలు అందించారని తెలిపారు.కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్‌సింగ్, వైద్యాధికారులు, డీపీఎం మాధురి తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

పర్వత గిరి మండల వైద్యాధికారి ఉదయ్‌రాజ్

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రస్తుత పరిస్థితులలో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఉదయ్‌రాజ్ అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని టి.సోమవారం, జమాల్ పురం పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల, పర్వతగిరి ఎస్సీ గురుకుల పాఠశాలలో గురువారం పీహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా 141మంది స్టూడెంట్లకు వివిధ పరీక్షలు నిర్వహించి, మందులను అందించినట్లు డాక్టర్ తెలిపారు. ప్రతి స్టూడెంట్ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఉపాధ్యాయులకు తెలియచేయాలని చెప్పారు.కార్యక్రమంలో డాక్టర్ యశస్విని, వైస్ ప్రిన్సిపాల్ శాంతి ప్రియ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జిల్లాలో ముగ్గురు మంత్రుల పర్యటన

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పర్యటించనున్నారు.ములుగు జిల్లాలోని దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్‌కి సంబంధించిన పంపింగ్ స్టేషన్‌ను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై ఇంజనీర్లతో మంత్రులు సమీక్షను నిర్వహిస్తారు.

వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి

తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి



వినాయక చవితిని పురస్కరించుకుని గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న గణేష్ మండపాలకు పోలీసుల అనుమతులు తప్పనిసగా తీసుకోవాలని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు విఘ్నేశ్వరుని విగ్రహం ఎత్తు, కమిటీ సభ్యుల పేర్లను నిమజ్జనం సమయంలో వినియోగించే వాహనం, వాటి డ్రైవర్ లైసెన్స్‌తో కూడిన వివరాలను ముందుగా అందించాలన్నారు. మండపాల్లో పార్టీలకు సంబంధించిన జెండాలు, డీజేలకు అనుమతి లేదన్నారు. పోలీసులు సూచించిన నిర్దిష్ట ప్రాంతాల్లో మాత్రమే వినాయక విగ్రహ నిమజ్జనం చేయాలని, ప్రారంభం నుండి నిమజ్జనం సమయం వరకు, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీస్‌ల సూచనలు పాటించాలని ఆయన కోరారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

నవతెలంగాణ-తాడ్వాయి

గుర్తుతెలియని వాహనం మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడంతో యువకుడు మృతి చెందిన ఘటన వరంగల్ ములుగు రోడ్డులో గురువారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మొగిలిపల్లి సాయితరుణ్ (23)అనే యువకుడు మతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొడిశల గ్రామానికి చెందిన మొగిలిపెల్లి సమ్మయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుని కుమారుడు మొగిలిపల్లి సాయితరుణ్ వరంగల్‌లో ఫోటోగ్రాఫర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. పగిడిపల్లి గ్రామంలో ఫంక్షన్ ఉండడంతో బుధవారం సాయంత్రం మరో వ్యక్తితో ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మొగిలిపల్లి సాయి తరుణ్ తీవ్ర గాయాల పాలయ్యాడు. ఎంజీఎంలో వైద్యం పొందుతూ గురువారం రాత్రి తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా పెద్ద కుమారుడు మృతి చెందడంతో సమ్మయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుని కుటుంబంలో రోదనలు మిన్నంటాయి. గురువారం ఆయన సొంత గ్రామం కోడిశెలలో దాహన సంస్కారాలు జరిగాయి.



ముంపు ప్రాంతాలకు వెళ్లకూడదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

రానున్న రెండు రోజుల్లో బారి నుంచి అతిబారి వర్షాలు కురుస్తున్న యన్న సమాచారమ్ నేపథ్యంలో ప్రజ లెవరు ముంపు ప్రాంతాలకు వెళ్లకూడదని పసర పోలీస్‌స్టేషన్ ఎస్సై కమలాకర్ అన్నారు. గురువారం మండలంలోని బుసా పురం గ్రామ ప్రజలందరినీ ఉద్దేశిం చి ముఖ్యమైన సూచనలు చేయడం జరిగింది. వర్షాల వల్ల వాగులు, కాలు వలు, చెరువులు ఉప్పొంగే అవకాశం ఉంది. కావున ఎవరూ కూడా వాగుల వద్దకు కానీ, చెరువుల వద్దకు కానీ వెళ్లకూడదు అని ముఖ్యంగా యువ కులు ఎవరు ఈతకు గాని, చేపలు పట్టుటకుగాని ముంపు ప్రాంతాల వద్దకు వెళ్లవద్దు అని అన్నారు. జాలర్లు కూడా వర్షాలు పడుతున్న సమయంలో చేపలు వేటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. పూరాతన ఇళ్లలో ఉండకూదని, ఇంటి గోడలు కూలే ప్రమాదం వుంటుందని అని తెలిపారు.



స్త్రీశక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మంగపేట ఎంపీడీవో శ్రీకాంత్

నవతెలంగాణ-మంగపేట



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించి అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకాన్ని మండలంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీకాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జ్యోతి మండల సమాఖ్యలో జ్యోతి సమాఖ్య 19వ వార్షిక మహాసభ సభా అధ్యక్షురాలు వట్టం కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో శ్రీకాంత్ మాట్లాడుతూ మహిళాశక్తి పథకం ద్వారా అమలవుతున్న పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, మహిళా శక్తి క్యాంటీన్లు ఆహార ఉత్పత్తులు, చిన్న చిన్న కుటీర పరిశ్రమలు వంటి పథకాలను సద్వినియోగం చేసుకుని తద్వారా మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివద్ధి చెందాలని సూచించారు. మహిళా సంఘాల్లోని సభ్యులు ఇల్లు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం అప్పారావు, ఆర్ఎం స్త్రీనిధి అశోక్, సీసీ సత్యనారాయణ, సులోచన మల్లీశ్వరి, జనార్ధన్, ఎస్ఎస్ఎం జ్యోతి, మండల సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-తాడ్వాయి



బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా మండలంలోని బైకోపేట గ్రామానికి చెందిన ఎరుకలి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని వారిచేత నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన పేరుపేరునా కతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బీజేపీ ఓబీసీ మండల అధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గీసుగొండ

మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జన్ను రమేష్ నానమ్మ ఆరోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు కొమ్ము శ్రీకాంత్ రూ.15వేలు ఆర్థికసాయాన్నివారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరితో పాటు మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్, నసింహ, బద్రు, కష్ణారెడ్డి, క్రాంతి, శివ, కొమురయ్య, శ్రవణ్ వున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం | ఆగస్టు 30, 2024 | www.navatelangana.com

ప్రాథమిక దశ నుండే క్రీడలను పాఠ్యాంశంగా చేర్చాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రాథమిక విద్య నుంచే క్రీడలను పాఠ్యాంశంగా చేర్చి, విద్యార్థి దశ నుంచే పిల్లల్లో దాగి ఉన్న సామర్థ్యాన్ని వెలికితీయాలని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి అన్నారు. దేశ హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా గురువారం మండలంలోని చాగల్లు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొమురయ్య, శివుని పల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రమేష్ ఆధ్వర్యంలో ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంలో ప్రస్తుతమున్న 6సబ్జెక్టులకు గానూ అదనంగా క్రీడలను కూడా ఒక సబ్జెక్టుగా పరిగణించి, పాఠశాల విద్యలో మార్పులు తేవాలన్నారు. క్రీడలకు ప్రత్యేకించి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. మేజర్ ధ్యాన్‌చంద్ హాకీక్రీడలో ఎంతో నైపుణ్యతతో దేశానికి 1928, 1932, 1936 ఒలంపిక్ క్రీడలలో మూడు పర్యాయాలు గోల్డ్ మెడల్స్ సాధించి, ప్రపంచంలో దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అన్నారు. ధ్యాన్ చంద్ ఆదర్శంగా తీసుకుని యువత రాణించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజిరెడ్డి, రాజేంద్ర ప్రసాద్, పరమేశ్వరి, రఘుపతి, ప్రకాశం, రంజిత్ కుమార్, శ్రీనివాస్, విజయ కుమారి, వెంకటేష్, సోమరాజు, శాంతి, లలిత కుమారి, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

క్యాంప్ ఆఫీస్ ప్రారంభోత్సవానికి ప్రజల ఎదురుచూపు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయము టిఆర్ఎస్ ప్రభుత్వము మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా కొత్తగా వచ్చిన ప్రభుత్వము క్యాంపు కార్యాలయమునకు మరమ్మతులు చేపట్టింది. దాదాపు నాలుగు నెలలుగా రిపేర్ కు సంబంధించిన పనులు సాగుతున్నాయి. పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి ని వివరణ కోరగా క్యాంపు కార్యాలయానకు సంబంధించిన మరమ్మతు పనులు మొత్తం పూర్తయినాయి. త్వరలోనే కార్యాలయం ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందిన మామిడాల యశస్విని రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ మరమ్మతు నిమిత్తమై ఉండగ తరచూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నకు రావడంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వచ్చినట్లయితే ఎక్కువ మందికి అందుబాటులో ఉండే అవకాశం ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. వీలైనంత తొందరలో క్యాంపు కార్యాలయం నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవం జరపాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి గురువారం తిరుమలనాథ స్వామి ధర్మకర్త కలకోట రంగాచార్యులు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కలకోట రామానుజాచార్యులు, కాంగ్రెస్ నాయకులు కొలిపాక సతీష్, సునీత, కుంభం నరేందర్, హేమలత, స్వామి, గోనెల ఉపేందర్, అంబటి జైహింద్ రాజు, కుంభం మధు తదితరులు పాల్గొన్నారు.

మాతమ్మ తల్లికి బోనాల సమర్పణ

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలో పవిత్ర శ్రావణ మాస బోనాల సందర్భంగా గురువారం మాదిగ సంఘం ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా శివసత్తుల విన్యాసాలతో డప్పు చప్పుల మధ్య అంగరంగ వైభవంగా బోనాలు ఎత్తుకొని శ్రీ పోచమ్మ తల్లికి మాతమ్మ తల్లి దేవాలయం వరకు మహిళలంతా వరుస క్రమంలోగుడిచుట్టూ ప్రదర్శనలు చేసి మొక్కులను చెల్లించుకుని నైవేద్యం అప్పజెప్పారు. అనంతరం మాదిగ సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రజలందరికీ అంతా శుభమే కలగాలని మనసారా అమ్మవార్లను ప్రార్థించారు. గ్రామదేవతల బోనాలు మన సంస్కృతికి పునర్జీవనంలో ఒక భాగం, పాడిపంటలతో ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు అల్వాల నర్సింగరావు, అల్వాల రాజు,గంధమల్ల జంపయ్య, కర్రె రామచంద్రం, అల్వాల ఎల్లయ్య,కర్రె వెంకటయ్య, భామండ్లపల్లి యాదగిరి, గుడ్ల మనోహర్, జంధ్యాల ఉపేందర్, కర్రె బిక్షపతి, గంధమల్ల భాస్కర్, నీలంబలయ్య, అల్వాల ఉప్పలయ్య, బావుల పెళ్లి బాలరాజ్, అల్వాల వెంకటేష్, అల్వాల పరుశరాములు, గంధ మల్ల బిక్షపతి, బాండ్లపల్లి అంజి, పైసా బిక్షపతి,కర్రె నరేష్,విజయ్, కర్రె నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీలతో ఎస్ఐ సమావేశం

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలంలోని గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా గణపతి ఉత్సవ కమిటీ నిర్వాహకులతోటి సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవాలిసిన జాగ్రతల గురించి వివరించారు అలాగే గణపతి మండపాలు వేసే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి పొందాలి. రెండు బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలి. రాత్రి 10 గం నుంచి ఉదయం 6 గంటల వరకు స్పీకర్లు వినియోగించరాదు. విద్యుత్ కనెక్షన్ కోసం డీడీ తప్పనిసరిగా తీసుకోవాలి. అనుమతి లేకుండా విద్యుత్ తీసుకుని ప్రమాదాలకు దారితీయకుండా చర్యలు తీసుకోవాలి. మండపాలతో రోడ్డును మూసివేయరాదు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించరాదు. డీజేలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు. రాత్రి 10 గంటలు దాటిన తర్వాత మైకులు ఆఫ్ చేయాలి. సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలి. అగ్నిప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు.

జనగామ జిల్లాలో రాష్ట్ర గవర్నర్‌కు ఘనస్వాగతం





నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు జిల్లా కలెక్టర్ అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. గురువారం జనగామ జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ లు శాలువాలు కప్పి, పూల మొక్కలతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను సందర్శించి పరిశీలించారు. అనంతరం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో లిపార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఘనపూర్ (స్టేషన్) కడియం శ్రీహరి, జాయింట్ సెక్రటరీ భవాని శంకర్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆ తరువాత జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ గవర్నర్ కి వివరించారు. తెలంగాణ ఏర్పడ్డాక ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 2016లో జనగామ జిల్లా ఏర్పడిందన్నారు. జిల్లాలో 12 మండలాలు ఉండగా, 281 గ్రామ పంచాయితీలు ఉన్నాయన్నారు. 2011 సెన్సస్ ప్రకారం జిల్లాలో మొత్తం 5,34,991 మంది జనాభా కలిగి ఉందన్నారు. పాలకుర్తి సోమలింగేశ్వర స్వామి ఆలయం, చిల్పూర్ లోని బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయం, వల్మిడి రామాలయం, జాఫర్ గఢ్ నరసింహా స్వామి ఆలయం, బమ్మెర పోతన, ఇలా ఎన్నో చారిత్రక కట్టడాలకు జిల్లా నిలయంగా మారిందన్నారు.

అలాగే పెంబర్తి హస్తకళలు జిల్లాకే తలమానికమని, పెంబర్తి గ్రామం 2023లో ఉత్తమ టూరిజం గ్రామంగా యునెస్కో గుర్తింపు పొందిందని తెలిపారు. అదే విధంగా ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని మహిళా శక్తి పథకం, స్వయం సహాయక సంఘాలకు చెందిన పలు అంశాలపై కలెక్టర్ వివరిస్తున్నారు. అనంతరం రాష్ట్ర జాతీయస్థాయిలో అవార్డులు అందుకున్న కళాకారులను గవర్నర్ అభినందించారు.

సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక 'తీజ్ ఉత్సవం'

ఎమ్మెల్యేలు కె.ఆర్. నాగరాజు, దొంతి మాధవరెడ్డి

గుండ్ల సింగారంలో ఘనంగా తీజ్ ఉత్సవం



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హన్మకొండ గుండ్ల సింగారంలో తీజ్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. తీజ్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు కల్పనా సింగులాల్, అధ్యక్షుడు, స్థానిక కార్పొరేటర్ రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్, బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొని లంబాడీలతో కలిసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీల సంస్కృతి చాలా గొప్పదని లంబాడీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నది అని తెలిపారు. దసరా పండగకు మహిళలకు చీరలు అందిస్తున్న లాగానే తీజ్ పండుగకు లంబాడి మహిళలకు వారి సాంప్రదాయా దుస్తులు అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు. బంజారా భవన్ నిర్మాణం కోసం నిధులు ఇప్పటికే మంజూరు అయ్యాయని త్వరలోనే భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేస్తామని తెలిపారు. సంత్ సేవాలాల్ దయతో వీలైతే ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్‌నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నృత్యాలు చేశారు.

వేలేరు జెడ్పీహెచ్ఎస్ ఎస్ఎస్సీ టాపర్స్‌కు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నాగరాజు చేయూత

నవతెలంగాణ-వేలేరు

2023-24 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో లోకల్‌బాడీ పాఠశాలలో మండలంలో 9.7 జిపిఏ సాధించి టాప్ గా నిలిచిన ఇద్దరు వేలేరు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పూర్వ విద్యార్థి, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వెంకటనాగరాజు రూ.50 వేల నగదు వారి పై చదువుల నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం జి.రాజన్న మాట్లాడుతూ వేలేరులో పూర్వం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన గౌరిశెట్టి ఈశ్వరయ్య కుమారుడు వెంకటనాగరాజు అమెరికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ ఇటీవల తనకు పాఠశాల స్థాయి విద్యను అందించిన జడ్పిహెచ్ఎస్ వేలేరు పాఠశాలను తన కుటుంబ సభ్యులతో సందర్శించారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను తన కుటుంబ సభ్యులతో పంచుకొని ఆనందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం 2023-24లో 10వ తరగతి పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థులు పల్లా సాహితీ, సాహిత్యలు 9.7 జిపిఏ సాధించి మండలంలోని లోకల్ బాడీ పాఠశాలలో టాప్ గా నిలిచారని తెలిపారు.

ఈ విషయంపై ఆనందించిన వెంకట నాగరాజు పల్లా సాహితీ, సాహిత్యల పైచదువుల నిమిత్తం విద్యార్థుల తండ్రి పల్లా రవి ఖాతాకు రూ.50 వేల నగదును బదిలీ చేసినట్లు రాజన్న తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఎదగాలని వారి క్రమశిక్షణకు ప్రతిభకు సమాజంలో వెంకట నాగరాజు లాంటి వారి సహకారం ఉండే అవకాశం ఉందని తెలిపారు.





ధ్యాన్‌చంద్ స్పూర్తితో క్రీడలకు ప్రాధాన్యత

ప్రిన్సిపాల్ ఎస్ దయాకర్

నవతెలంగాణ -మరిపెడ

జాతీయ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ ఇచ్చిన స్పూర్తితో గురుకులంలో విద్యార్థులకు క్రీడారంగానికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ దయాకర్ అన్నారు. గురువారం గురుకుల పాఠశాలలోజాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా దినోత్సవాన్నినిర్వహించారు. ధ్యాన్ చంద్ స్పూర్తితో ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రంలో నెలకొల్పుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించటం అభినందనీయమన్నారు. ఫిజికల్ డైరెక్టర్ రవి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ,నరేందర్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు

ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-తొర్రూరు



శారీరక ధృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జై లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలని కోరారు. అనంతరం పాఠశాల పిడి ప్రవీణ్ రెడ్డి ప్రతిరోజు విద్యార్థులు ఏదో ఒక ఆట ఆడాలని తెలిపారు. విద్యార్థులకు వివిధ క్రీడలు నిర్వహించి విజేతలకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తొర్రూర్ మరియు ఇండియన్ స్పోర్ట్స్ తొర్రూర్ పక్షాన తీగల కష్టారెడ్డి, ఎం భాస్కర్ బహుమతులు అందజేశారు. సీనియర్ ఉపాధ్యాయులు వీరస్వామి, స్టాఫ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడా దినోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-కొత్తగూడ

జాతీయ క్రీడ దినోత్సవంను పురస్కరించుకొని మండల కేంద్రంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ కుశ కుమార్ పాల్గొని మాట్లాడారు. జాతీయ క్రీడా దినోత్సవం జాతీయ ఐక్యతను, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి యువతరాన్ని క్రీడలలో నిమగ్నమయ్యేలా ప్రేరేపించడానికి ప్రయత్నిస్తుందన్నారు. జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ చుంచ కొమ్మాలు, కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఈసం స్వామి, ఒలంపిక్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు వజ్జ సురేందర్, మండల ఒలంపిక్ అధ్యక్షులు రేగ పాపారావు, హెచ్ఎంలు రవీందర్ రెడ్డి,సారయ్య, పీఈటీలు ప్రవీణ్, శ్వేత, రజిత, నరేష్ పాల్గొన్నారు.

పాఠశాలలో క్రీడలు

నవతెలంగాణ-గూడూరు



అయోధ్య పురం జెడ్పీపీఎస్ హైస్కూల్‌లో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని గురువారం క్రీడలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా భారత హాకీ క్రీడా మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు జి బిక్షపతి ఇన్చార్జి ప్రధాన ఉపా ధ్యాయుడు షాహిద్ అలీ, ఉపాధ్యాయులు చంద్రమౌళి, జగదీశ్వర్, రమాదేవి, శ్రీనివాస్, వెంకటయ్య రాణి, జ్యోతి పాల్గొన్నారు.

ఘనంగా ధ్యాన్‌చంద్ జయంతి

నవతెలంగాణ-నెల్లికుదురు



హాకీ క్రీడాకారుడు ధ్యానచంద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జెడ్‌పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం రవి, వ్యాయామ ఉపాధ్యాయుడు ఐలయ్య తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం రవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఐలయ్య, స్టాఫ్ సెక్రటరీ సిహెచ్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని అరిపిరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం బీవీ రావు ఆకాంక్షించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని హరిపిరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం హెచ్ఎం బీవీ రావు మాట్లాడుతూ.... విద్యార్థులు తమకు నచ్చినక్రీడలో ఆసక్తి పెంచుకుని ప్రావీణ్యం పొందితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు ఎం. రవి, స్టాఫ్ సెక్రటరీ కొరివి సుధాకరా చారి, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, మధుకర్, రాజేశ్వర్, నారాయణ, కుమార్, తస్లీమా సుల్తానా సంపత్ కుమార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి డెస్క్



మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ హాకీ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జ యంతి వేడుకలను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు. లెజెండ్ మేజర్ ధ్యాన్చంద్ భారత జాతికి మార్గదర్శమన్నారు. ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని దేశానికి ప్రాతినిధ్యం వహించాలని సూచించారు. అ నంతరం క్రీడలో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులకు,బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యశ్రీ,వెంకన్న, సురేందర్, కళ్యాణి, అనిల్‌కుమార్, రాజు,కుమారస్వామి, ప్రవీణ్, పద్మ లలిత, విజయ భాస్కర్, శ్రీకళ, చందర్, స్పందన పాల్గొన్నారు.

ధ్యాన్ చంద్ స్పూర్తితో క్రీడల్లో రాణించాలి: రాజలింగం

నవతెలంగాణ-పెద్దవంగర



విద్యార్థులు ధ్యాన్ చంద్ స్పూర్తితో క్రీడల్లో రాణించాలని పెద్దవంగర జెడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రాజలింగం అన్నారు. ధ్యాన్ చంద్ జయంతి ని పురస్కరించుకుని పాఠశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు నివాళులర్పించారు. అనంతరం రాజలింగం మాట్లాడుతూ.. క్రీడా రంగానికి ధ్యాన్ చంద్ చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ క్రీడాదినోత్సవంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో సైతం రాణించాలని ఆకాంక్షించారు. ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదయ్య, తఖీపాషా, అంజయ్య, గౌరీ శంకర్, రమేష్, సత్యం, శ్రీధర్, కరుణ, సారయ్య సువర్ణ, హైమ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటీకరణ, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రయివేటీకరణ, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య అన్నారు. గురువారం పట్టణంలోని నున్న నారాయణనగర్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నాయకులు మహమ్మద్ రజాక్ అధ్యక్షతన నిర్వహించారు. సూర్నపు సోమయ్య హాజరై మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయకపోగా ప్రవేటికరణ పేరుతో ప్రభుత్వ రంగా సంస్థలను చౌకగా



కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. పేద ప్రజలు వాడే నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేదలను ఇబ్బంది పెడుతున్నారని వారు అన్నారు. విద్య, వైద్యం, ఖర్చులు విపరీతంగా పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. బిజెపి మతతత్వ రాజకీయాలు మానుకోవాలని మణిపూర్ లో జరిగిన మతాల మధ్య అల్లర్లలో వందలాది మంది ప్రాణా లు కోల్పోయారని అన్నారు. మతతత్వ రాజకీయాల వల్ల దేశ ప్రజలకు బీజేపీ ఏ సంకేతాలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరని ఎడల రాబోయే కాలంలో బీజేపీకి తగిన బుద్ధి ప్రజలే చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, గాడేపల్లి ప్రమీల, కాలనీ నాయకులు పంజాల ఉపేంద్ర, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి సహాయం



నవతెలంగాణ-గూడూరు

గూడూర్ గ్రామపంచాయతి పరిధిలోని చంద్రుగూడే కు చెందిన బైరి ఉపేంద్ర అనారోగ్యంతో మృతిచెందింది. గురువారం బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ నునావత్ రమేష్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. టౌన్ ప్రధాన కార్యదర్శి దోమ ఉపేందర్, బూత్ కన్వీనర్ పత్యం వెంకన్న, గడిల రాజు, మండల నాయకులు పెసర్ శివ, హెచ్ శివ, రాజేష్., జన్ను సారయ్య పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రత్తి రామ్ తండా గ్రామనివాసి గుగులోతు వెంకన్న కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో అందజేసినట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాలాజీ నాయక్, కాసం లక్ష్మారెడ్డి తెలిపారు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా పెట్టుబడి పెట్టి ఇబ్బందులకు ఎంతోమంది గురవుతున్నారని వారిని ఆదుకునేందుకే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల అభివద్ధి కోసం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రాజు, ప్రకాష్, రమేష్ పాల్గొన్నారు.

ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-మహబూబాబాద్

హైదరాబాద్ సెంటర్లోని విందిరాపార్కు వద్ద 31న జరుగు బహిరంగ సభను, సెప్టెంబర్ 1, 2 తేదీలలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు రాష్ట్ర ఏడవ మహాసభలను జయప్రదం చేయాలని పిఓడబ్ల్యూ నాయకురాలు సామ రజిత కోరారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని విక్రమ్ నగర్‌కాలనీలో గోడ పత్రికలు ఆవిష్కరించి ఆమె మాట్లాడారు. స్త్రీలకు విద్యా, వైద్యం, ఉపాధితో పాటు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించబడాలనే లక్ష్యంతో తమ సంఘం ఉద్యమిస్తోంది అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం మండల సహాయ కార్యదర్శి మునిత, పట్టణ ఉపాధ్యక్షురాలు కల్పన, పట్టణ కార్యదర్శి కూరపాటి కళ్యాణి, నాయకురాలు విజయ, సంధ్య, కవిత, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

జ్వరాల నుంచి ప్రజలను కాపాడాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకూబ్

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో అంటువ్యాధులు, విషజ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, కాపాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబా బాద్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి యాకూబ్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు టైఫాయిడ్, చికెన్ గునియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి సత్వర నివారణకు చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల, డాక్టర్ల, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. పట్టణాలు, గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. పీహెచ్‌సీ సెంటర్లలో 24గంటలు వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం తక్షణమే అన్ని గ్రామాలకు పారిశుద్ధ్య నిధులు విడుదల చేసి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అన్ని జిల్లా కేంద్రాలలోని ఆస్పత్రులలో, పిహెచ్‌సీ సెంటర్లలో డెంగ్యూ నిర్ధారణ కిట్లను ఏర్పాటు చేయాలని కోరారు. డెంగ్యూతో మృతి చెందిన బాధిత కుటుంబానికి 10లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

31న సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశం

మండల కార్యదర్శి దుండివీరన్న

నవతెలంగాణ -మరిపెడ

ఈ నెల 31న సిపిఐ(ఎం) మరిపెడ మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కార్యదర్శి దుండి వీరన్న తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ మహాసభలకు పార్టీ సభ్యులను నాయకులను ప్రజాసంఘాలను బలోపేతం చేయడానికి 31న జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాదుల శ్రీనివాస్, మండల నిర్మాణ బాధ్యులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య, లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు సభ్యులు సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని వీరన్న కోరారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-భూపాలపల్లి డెస్క్

మండలంలోని వేములపల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం, ఉచిత కంటి పరీక్షలు,మెట్టుపల్లి గ్రామంలో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి డ్రై డే గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేశ్వరి, డాక్టర్ రఘురాం ,కంటి డాక్టర్ సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ రేష్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షపతి ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రాజు వీర్, పాష,హెల్త్ సూపర్వైజర్ జమున,హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం స్వరూప, ఆశాలు విద్యార్థులు పాల్గొన్నారు.

'సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు పర్చాలి'

నవతెలంగాణ-బయ్యారం

సీపీఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు పర్చాలని టిఎస్ సిపిఎస్ఈయు మండల అధ్యక్షుడు రవీందర్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ.. ఓపిఎస్ కింద 20 సంవత్సరాలు సర్వీస్ ఉంటే బేసిక్ పే లో 50శాతం పెన్షన్ ఉండేదని, కానీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టాన్నున యుపిఎస్ విధానంలో 25 సంవత్సరాలు సర్వీస్ ఉంటేనే 50శాదం పెన్షన్ ఉంటుందని అనడం విడ్డూరమని అన్నారు. ఓపిఎస్ వచ్చేంత వరకు పోరాడుతూనే ఉంటామని అన్నారు. నాయకులు రవి, విజయ, భూక్య రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కక్కెర రామ్మూర్తి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1వ తేదీన జిల్లా కేంద్రంలో జేఏసీ రక్షణ కలెక్టరేట్ ముందు అన్ని సంఘాలతో నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ డీటీఎఫ్ సభ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా సిపిఎస్‌ను రద్దుచేసి దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరారు. జిల్లా కౌన్సిలర్ యాదగిరి, మండల అధ్యక్షులు ఎం రాజు, వెంకన్న రాజశేఖర్, రాగి రమేష్, సంపత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని మహిళ ఆత్మహత్యాయత్నం


నవతెలంగాణ-తొర్రూరు

మహిళ పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన గురువారం తొర్రూరు పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద వంగర మండలం అవుతాపురం గ్రామానికి చెందిన బుర్రి రమ (31) అనే మహిళ తొర్రూరు పట్టణానికి చెందిన ఒక వ్యక్తితో అక్రమ సంబంధం ఏర్పరచుకుందని, ఈ క్రమంలో అతనికి కొంత డబ్బు ఇచ్చిందని తిరిగి ఆ డబ్బులు అడిగితే తనను దూరం పెట్టారని సదరు మహిళ సన్నిహితులతో చెప్పుకున్నట్లు తెలిసింది. ఈ విషయంలో ప్రియుడుతో మాట పెరిగి మహిళ పెట్రోల్ పోసుకొని అతని షాప్ ముందే ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, వివరాలు తెలుసుకొని మెరుగైన చికిత్స కోసం ఆమెను వరంగల్ ఎంజీఎం కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలి నుండి ఇప్పటివరకు ఫిర్యాదు రాలేదని, ఫిర్యాదు వస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతామని స్థానిక ఎస్సై జి ఉపేందర్ తెలిపారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పెద్దవంగర:

వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వడ్డెకొత్తపల్లి పల్లె దావఖాన వైద్యాధికారి రాజ్ కుమార్ అన్నారు. గురువారం రేఖ్య తండాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఈ సీజన్ లో విష జ్వరాలు విజృంభిస్తున్నాయని, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల నివారణకు చర్యలు చేపట్టాలని, ఇంటి పరిసరాల్లో మురుగు నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం బూబ, ఆశా కార్యకర్త హేమలత తదితరులు పాల్గొన్నారు.



అడవిలో అక్రమ ఇసుక దందా.?

చోద్యం చూస్తున్న అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ రేంజ్, మల్లారం సెక్షన్ మరియు బీట్ పరిధిలోగల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ సమీపంలోని అడవి మార్గం గుండా అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా గత కొద్దీ రోజులుగా కొనసాగుతున్నది. అయినా సంబంధిత రెవెన్యూ, మైనింగ్, అటవీశాఖ, పోలీస్ అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమార్కులు రాత్రివేలలో ట్రాక్టర్ల ద్వారా మానేరు నుంచి ఇసుకను తరలిస్తూ పారెస్ట్ లో డంపింగ్ లు చేస్తూ అర్ధరాత్రి వేళల్లో లారీలలో లోడ్ చేసుకొని పట్టణాలకు తరలిస్తూ లక్షలు ఘడిస్తున్నారని సమాచారం. ఇసుక దందాపై ఎవరికి అనుమానాలు రాకుండా తాడిచెర్ల ఓసీపీ నుంచి బొగ్గు తరలిస్తున్న, మల్లారం క్వారీ నుంచి ఇసుకను తరలిస్తున్న లారీలలో ఈ అక్రమ ఇసుక లారీలు సైతం వెళుతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధించిన ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక దందాకు ముకుతాడు వేసి సహజ వనరైన ఇసుకను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

నవ తెలంగాణ-బయ్యారం

అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో మండలంలోని నామాలపాడు ఏకలవ్య మోడల్ స్కూల్‌లో బయ్యారం సీఐ రవి కుమార్, బయ్యారం ఎస్సై తిరుపతి, షీటిం ఎఎస్ఐ ఆనందం షీటీంపై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని, అపరిచిత గ్రూపుల నుండి వచ్చిన లింకులను ప్రెస్ చేయవద్దని వివరించారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు. మహిళలు ఆపద సమయంలో డయల్ 100, షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని అన్నారు. టి సేఫ్ యాప్(ట్రావెల్స్ సేఫ్)ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అన్నారు. అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలని అన్నారు. షీ టీంను సంప్రదించడానికి క్యూ ఆర్ కోడ్ విధానాన్ని ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ ఉపయోగించుకోవాలనిఅన్నారు. మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్, సైబర్



నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు, 1930, డయల్ 100 మరియు ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాల చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి సమస్యలుంటే తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలజాగృతి బృందం సతీష్, తిరుపతి, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, వైఎస్ ప్రిన్సిపాల్ ధనరాజ్, షీ టీం సిబ్బంది, డీడబ్ల్యూపిసి అరుణ, పార్వతి, భరోసా సిబ్బంది సాహితీ, సుప్రజ తదితరులు పాల్గొనడం జరిగింది.

గ్రామస్థుల ఫిర్యాదు మేరకు ఏఎన్ఎం బదిలీ

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని పెద్దకిష్టాపురంలో వైద్య ఆరోగ్య శాఖ లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం లచ్చమ్మ విధులలో నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామానికి చెందిన గుగులోత్ సాయి కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మరో గ్రామానికి బదిలీ చేసినట్లు ముల్కనూరు వైద్య అధికారి రాజ్ కుమార్ జాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవం

నవతెలంగాణ- దంతాలపల్లి

దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగు కవి గిడుగు వేంకట రామ్మూర్తి, హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సేను రాజేష్ మాట్లాడుతూ గిడుగు వేంకట రామ్మూర్తి తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. అలాగే ధ్యాన్ చంద్ భారతదేశానికి హాకీలో 1928, 1932, 1936 ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించి క్రీడా ప్రపంచంలో భారత దేశానికి వన్నె తెచ్చాడన్నారు. చిల్ల రామకృష్ణ,మార్త శ్రీనివాస్, ఏనుగంటి వెంకన్న, పస్తం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.